
జూలై 2007

# స్పందన

ఆధ్యాత్మిక మాసపత్రిక

విడిప్రతి 10రూ




Regd. No. VJ/057/2006-2008 RNI No. 321106/76
LICENCED TO POST WITHOUT PRE-PAYMENT
PMG/VJ/PWPP/9/2006-2008 dtd/8-3-2006 at Vijayawada-10

"తండ్రి లేని వారి యెడల వాత్సల్యము చూపువాడవు నీవే". హోషేయ 14:3
"దిక్కులేని వారందరికి న్యాయము జరుగునట్లు న్యాయము జరుగునట్లు
నీ నోరు తెరువుము". సామెతలు 31:9

## లిటిల్ ఏంజల్స్ హోమ్ (అనాధ, పేద పిల్లల ఆశ్రమము)



శ్రేష్ఠమైన ఈ చిన్న పిల్లల పరిచర్యకోసం మీ వ్యక్తిగత, కుటుంబ, సంఘ ప్రార్ధనలు కోరుతున్నాము. వీరి కోసం ప్రార్ధించండి, ఒక బిడ్డను మీరు పోషించగలిగితే వారికయ్యే ఖర్చును ప్రతినెలా మీరు పంప వచ్చును. దయచేసి ప్రార్ధించండి, దేవుడు మిమ్ములను ప్రేరేపిస్తే మీ సేవాకానుకలు పంపి సహకరించండి.

గమనిక :

చెక్కులు, డ్రాఫ్టులు పంపేవారు **SPANDANA** పేరు మీద పంపాలి. మీ విరాళము అందగానే మీకు ఉత్తరము రాస్తాము. మీకు ఉత్తరం అందకపోతే మీరు పంపిన కానుక మాకు అందలేదని గుర్తించండి.



వివరాలకు :
డా॥ దేవ
లిటిల్ ఏంజల్స్ హోమ్
పోస్టుబాక్స్: 415, విజయవాడ - 520 002.
ఫోన్ : (0866) 2539 547, 2539 549

Regd. No. VJ/057/2006-2008 RNI No. 321106/76
LICENCED TO POST WITHOUT PRE-PAYMENT
PMG/VJ/PWPP/9/2006-2008 dtd/8-3-2006 at Vijayawada-10



# మీరు తప్పక చదవాల్సిన పుస్తకాలు




ఈ ఆధ్యాత్మిక రచనలు మీ భక్తి జీవితాలను ఎంతగానో ప్రభావితం చేసి మిమ్ములను ఆధ్యాత్మిక లోతుల్లోకి నడిపిస్తాయి. పాఠకులు ప్రతి ఒక్కరూ ఓ 10 లేదా 20 కాపీలు తెప్పించుకుని మీ దగ్గర ఉంచుకుని ఆయా సందర్భాలలో మీ స్నేహితులకు, బంధువులకు, ఇరుగుపొరుగు వారికి బహుమతిగా ఇవ్వండి. దేవుని వాక్యాన్ని వారితో పంచుకున్న వారవుతారు. దైవాశీస్సులు సమృద్ధిగా అనుభవిస్తారు.

## ఆచార్య ఆరార్కే గారి రచనలు

నేను - నా ప్రభువు (ఆరార్కే దంపతుల ఆధ్యాత్మిక అనుభవాలు) రూ. 10,
పరిశుద్ధాత్మ కార్యాలు రూ. 10, యోబు (కథానిక) రూ. 10,
సొలోమోను - షేబ (నవల) రూ. 20, సైతాను తంత్రాలు రూ. 10.


## దేవసహాయం గారు, ఇతర రచనలు

బైబిలు వచనాల ఆధారంగా ప్రార్థనలు రూ. 10, బైబిలు సిద్ధాంత సత్యాలు రూ. 30
ఈ తరంలో యేసు సాక్షులు మొదటి భాగము 25, రెండవ భాగము రూ. 15.

అన్ని పుస్తకాలు ఆర్డరు చేసిన వారికి పోస్టేజి ఉచితం. రిజిష్టరు పోస్టులో కావాలంటే మరో రూ. 30 అదనంగా పంపాలి.

**బాలస్పందన** (బాలల కోసం తెలుగులో ప్రచురించబడుతున్న మొట్టమొదటి పత్రిక)
సంవత్సర చందా రూ. 150 లు చందాదారులుగా చేరిన వారికి చిన్న పిల్లల పాటల కేసెట్ బహుమతిగా పంపిబడును.

స్పందన, పోస్టుబాక్సు 415, విజయవాడ - 520 002
ఫోన్ : 2539 547, 2539 549, సెల్ : 9346619347



# మహిమలోకి పిలువబడిన శ్రీమతి రూత్ బెల్ గ్రేహం

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన దైవజనులు బిల్లీగ్రేహంగారి సతీమణి శ్రీమతి రూత్ బెల్ గ్రేహం ప్రభువునందు నిద్రించారు. 2007, జూన్.16న దైవజనురాలి భుస్థాపన జరిగింది. బిల్లీగ్రెహం దంపతులకు దేవుడిచ్చిన ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు 19 మంది మనుమసంతతి, మునిమనమసంతతి, స్నేహితులు, బంధువులు రెండువేలమంది పైగా విశ్వాసులు ఈ కార్యక్రమానికి హాజరైయ్యారు.

బిల్లీగ్రేహంగారు ఒక్కోసారి నెలరోజులపాటు ఇంటిని విడిచి సువార్త పరిచర్యల నిమిత్తం దూరంగా వుండినప్పటికి శ్రీమతి బిల్లీగ్రేహం తన పిల్లలను ఎంతో క్రమశిక్షణలో పెంచిన ఓర్పు, సహనము కలిగిన మహిళ. ఎల్లప్పుడు బైబిలు చదువుతు, దేవునితో నడుస్తు, కుటుంబాన్ని ప్రేమించి, పిల్లలందరిని దేవుని భయభక్తుల్లో పెంచారు.

చాలాకాలం క్రితం బిల్లీగ్రేహంగారిని విలేఖరులు మీ జీవితంలో మీరు చూసిన నిజమైన క్రైస్తవుడు ఎవరు? అని అడిగితే 'నేను చూసిన నిజమైన క్రైస్తవురాలు రూత్' అని తన భార్యను గూర్చి చెప్పేవారు. భర్త దగ్గర నిజమైన సాక్ష్యము కలిగివున్న మహిళ ఆమె. మరో సందర్భంలో ప్రపంచంలో అన్ని దేశాల నుండి ప్రజలు మిమ్ములను సలహాల కోసం సంప్రదిస్తుంటారు. ఎందరికో సలహాలిచ్చే మీకు ఏదైన సలహా అవసరమైతే ఎవరిని సంప్రదిస్తారన్న ప్రశ్నకు కూడా 'రూత్' అని చెప్పేవారు. ఆమెకు బైబిలు గ్రంధంలో వున్న అసాధారణమైన జ్ఞానముతో ప్రయోజనకరమైన అనేక పుస్తకాలు రచించారు. ఈ రెండు ఉదాహరణలు ఆమె గొప్పదనాన్ని చెప్పకనే చెబుతాయి.

## దైవజనులు జి.ఆర్. క్రో గారి మహిమ ప్రవేశం

దైవజనులు జి.ఆర్. క్రో గారు మే 26 న ప్రభువు మహిమలో ప్రవేశించారు. అనేకమందికి తెలియక పోయినప్పటికి తెలుగులో వ్యాఖ్యాన సహిత పరిశుద్ధగ్రంధాన్ని తెలుగు ప్రజలకు అందించిన దైవజనులు . వీరు తమ ప్రయాసలు మాని విశ్రాంతిలో ప్రవేశించారు. అయితే ఇంకా పని విస్తారంగా వుంది. తమకోసం కాకుండా దేవుని మహిమకోసం పనిచేసే నమ్మకస్తులైన యువకులను ప్రభువు లేపాలని ప్రార్ధిద్దాము.

31
సంవత్సరాలుగా
దేవుని అపార కృపలో
1976 - 2007

# స్పందన

ఆధ్యాత్మిక మాస పత్రిక

*The largest circulated Telugu Spiritual monthly since 31 years*

జూలై 2007 | సంపుటి 31 | సంచిక 7

వ్యవస్థాపక, ప్రధాన సంపాదకులు : ఆచార్య ఆరార్కే మూర్తి

ప్రచురణకర్త, సంపాదకులు : డా॥ దేవసహాయం దండల

గౌరవ సంపాదకులు : డా॥ జ్ఞాన భాస్కర్

సంపాదక వర్గం : బ్రదర్ జి. దేవరాజు, బ్రదర్ కె. పరమానందం, బ్రదర్ ఎన్. దేవానంద్, రెవ. కె.జాన్‌మోజెస్, శ్రీమతి ఎన్. లిల్లీ భాస్కర్, బ్రదర్ ఆర్. భూషణం

సహాయ సంపాదకులు : బ్రదర్ డి. ఎఫ్రాయిం, బ్రదర్ డేవిడ్ అబ్రహాం

ఈ సంచికలో...

పరదేశి
పవిత్రతలో ఆనందం
డాక్టర్ జీసస్
భయమా?
మారిన జీవితాలు
మెలకువగా వుందాం
బైబిలు సిద్ధాంత సత్యాలు
శ్రమ-సంతోషము,
బాలస్పందన

చందా వివరాలు

| | స్వదేశంలో | విదేశాలకు |
|---|---|---|
| 1 సంవత్సరం | రూ. 100 | $ 20 |
| జీవిత సభ్యత్వం | రూ. 1000 | $150 |
| పోషక సభ్యత్వం | రూ. 100 (ప్రతినెల) | $ 20 |

పత్రిక చందాకు మించి పరిచర్య అభివృద్ధి కోసం కానుకలు పంపుచున్న చందాదారులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు, స్పందన పరిచర్య నిమిత్తం మీరు పంపే కానుకలు, చెక్కులు, డ్రాఫ్టులు, ఎం.ఓ.లు, స్పందన SPANDANA పేరు మీద ఈ క్రింది అడ్రస్‌కు పంపాలి.

**స్పందన ఆధ్యాత్మిక మాసపత్రిక**

పోస్టు బాక్స్: 415, గార్లపాటివారి వీధి, దుర్గాగ్రహారం, విజయవాడ - 520 002

ఫోన్స్ : 0866 - 253 9547, 245 6547

E-mail: read_spandana@yahoo.com

Founder & Chief Editor : **Acharya R.R.K.Murthy**

Printed, Published and owned by **DEVASAHAYAM DANDALA**
Printed at **Bhavana Offset Printers** for Spandana Graphics Published from
# 30-3-13, Durga Agraharam, Vijayawada - 2.



## స్పందన-ప్రతి స్పందన

**బైబిలు సత్యాలు ఆణిముత్యం :**

స్పందన ఎడిటర్ డా॥ దేవసహాయం గారికి ఏప్రిల్ నెలలో జరిగిన పాస్టర్ల సెమినార్‌లో మీరు విజయవాడ దైవ సేవకులను ప్రేమించి సేవకులందరికి బహుమతిగా అందజేసిన బైబిలు సిద్ధాంత సత్యాలు చదివాను. ఇది క్రైస్తవ సాహిత్యంలో ఆణిముత్యం లాంటి పుస్తకం. ఇది నాకు సేవలో నిజంగా ఎంతో సహాయకరంగా వుంది. వాక్యాన్ని సులభంగా అర్థం చేసు కోడానికి సహాయపడే ఇటువంటి అనేక పుస్తకాలను మీరు వెలుగులోకి తేవాలని కోరుకుంటున్నాను.

**–పాస్టర్. కృపారావు, విజయవాడ.**

**ఆధ్మాత్మిక మేలు :**

మీరు ప్రచురిస్తున్న స్పందన ఆధ్యాత్మిక పత్రిక చదివి మేము ఎన్నో ఆద్యాత్మిక మేలులు పొందుకొనుచున్నాము. 'ప్రభువా ఎవని యొద్దకు వెళ్ళుదుము' ఆచార్య ఆరార్కేమూర్తి గారి 'లేఖనముల విశిష్టత' డా॥ దేవ గారి 'ఆత్మల సంపాదన' ఎంతో బాగున్నాయి. దయచేసి మా అడ్రస్సుకు స్పందన పంప గలరు. **– దానియేలు, బళ్ళారి**

**దేవుడు మాట్లాడుతున్నాడు :**

స్పందన పత్రిక మాకు ప్రతినెల అందు చున్నది. గతనెల పత్రికలో చాలా చక్కని వ్యాసాలు వ్రాశారు. పత్రికద్వారా ప్రతినెలా మేము దేవుని స్వరం వింటున్నాము ఆధ్యాత్మికంగా బలపడు చున్నాము. మా కుమారుని కొరకు ప్రార్థించండి.

**–డి.పి. నరసమ్మ, వైజాగ్**

**గళ్ళనుడికట్టు ప్రయోజనకరం :**

మీరు పంపుచున్న స్పందన ప్రతినెల అందుచున్నది. పత్రిక మరల మరల చదవాలనిపిస్తుంది. స్పందనలోని సందేశాలు ఆధ్యాత్మికముగా మాకెంతో మేలుకరముగా నున్నాయి. పత్రిక కొరకు ఎంతో కనిపెట్టుకొని యుంటాము. గళ్ళనుడికట్టు బైబిలు చదవడానికి మమ్ములను ప్రోత్సహిస్తున్నది. గనుక జవాబుల కోసం బైబిలును పరిశోధిస్తున్నాము. మా కుటుంబము కొరకు ప్రార్థించండి.

**– కె. పుష్పలీల, తెనాలి**

**భాష నేర్చుకున్నాను :**

మీరు పంపుచున్న స్పందన క్రమంగా అందుతున్నది. డా॥ దేవగారి సందేశము ఎంతగానో మా జీవితమునకు శక్తినిచ్చినవి. చాలా సంవత్సరాల క్రితం ఆరార్కేగారు అనువదించిన ఎలీషా ఖడ్గము చదువుచూ పదాల స్పష్టమైన వుచ్చరణ, భాష నేర్చుకున్నాను. ఆనాటి నుండి వారి రచనలు, స్పందన మాస పత్రిక ఈనాటివరకు చదువు తూనే వున్నాను. ప్రభువు పని ఆపక కొనసాగించుచున్న స్పందన బృందమునకు మా వందనములు.

**–కె. జయశీల, కర్నూలు**



సంపాదకీయం :

# రక్షణ అవకాశం!

రక్షణ అవకాశాలు ఎప్పుడూ వుండవు. అకస్మాత్తుగా అవకాశాలు ముగిసి పోతాయి. మరణం ముంచుకొస్తే ఇక అవకాశమే వుండదు. చనిపొయ్యాక చెయ్యగలిగిందేమీ లేదు. బతికుండగానే యేసును నమ్మి సమాధానం పొందాలి. ఇప్పడు నీ జీవితం నిత్యత్వంకోసం సిద్దపర్చిన సమయం. మరణానికి సహస్ర మార్గాలున్నాయి. లక్ష ద్వారాలున్నాయి. మరణం ఎప్పడు వచ్చిపడేది నీకు తెలీదు. ఒక్క క్షణం కూడా వాయిదా వేయకు.

యేసు ప్రభువు ఏడుస్తూ ఏం చెప్పాడు? "మీరు సమాధాన సంబంధమైన విషయాలను అంగీకరించరు". ఎంత చెప్పినా వినరు. మతాచారాలపై ఆధారపడి పరలోక ప్రవేశాన్ని జారవిడుచుకోవడం అవివేకం. మతం నిన్ను ఉద్ధరిస్తుందంటే అది సైతాను చెప్పే అబద్ధం. సంఘాలు మతసిద్ధాంతాలూ, శాఖాబేధాల పట్టుదలలు, యివి రక్షణకు ఆటంకమైతే వాటిని వెంటనే వదిలివేయాలి గాని, రక్షణను పోగొట్టుకోకూడదు.

కొంతమంది క్రైస్తవం ఒక మతమనుకుంటున్నారు. కానీ క్రీస్తు మతం నుంచి మనిషిని రక్షించే ప్రభువు. మతం ఆత్మను చంపుతుంది. మతం ఆచారాలతో తృప్తిపడుతుంది. మతం క్రీస్తును సిలువ వేసింది. మతం దురభిమానాన్ని పెంపొందిస్తుంది.

సోదరుడా! సోదరీ! నీకు కావలసింది క్రీస్తు! మతం జోలికి పోకు. ప్రభువు ఏడుస్తూ యెరూషలేమును ఉద్దేశించి చెప్పిన మాట నీకూ వర్తిస్తుంది. ఈ దినమైన నీవు క్రీస్తును తెలుసుకొంటే నీకెంతో మేలు. యిప్పడే ప్రభువును అంగీకరించు! దైవాశీస్సులు!!!

**క్రీస్తునందు మీ**
**ఆరార్కే**

## మనలోమాట

క్రీస్తు నందు ప్రియ పాఠకులకు

ఆశీర్వదించే ప్రభువైన యేసు నామమున శుభాకాంక్షలు.

అనేకమంది అడిగే ప్రశ్న – యేసయ్యను రక్షకునిగా అంగీకరించటం వలన మనము ఆశీర్వదించబడతామా? నా మట్టుకు నేను అవుననే చెప్పగలను. ఎందుకంటే నా జీవితంలో నేను ఆ ఆశీర్వాదాన్ని అనుభవించాను గనుక.

దేవుని బిడ్డలయిన వారు భాగ్యవంతులుగా ఉండటం దేవుని చిత్తము. అలాంటి పరిస్థితులను దేవుడే ఆయన బిడ్డలకు అనుకూలింప చేస్తాడు. అయితే అందుకు అవసరమయిన విశ్వాసం కూడా దేవుని బిడ్డగా నీకుండాలి.

ఆ మధ్యన ఓ దేవుని సేవకుని కుటుంబం మా యింటికి వచ్చారు. వారిని మేమెంతగానో ప్రేమిస్తాము. పాస్టరమ్మ గారిని బజారుకు తీసుకువెళ్లి మీకు మీ పిల్లలకు మంచి బట్టలు తీసుకోండి, అవి సేవలో మీకు మా కానుక అని నా భార్య చెప్పింది. అయితే పిల్లలు ఎంతకావాలని అడుగుతున్నా ఆ పాస్టరమ్మ గారు నాసిరకం బట్టలే తీసుకున్నది. అంతా అయిన తరువాత, "అమ్మా, మీరు మమ్ముల్ను ఎంతో ప్రేమగా చూసుకున్నారు, మా కోసం ఎంతో ఖర్చు చేస్తున్నారు. మీకింకా భారంగా ఉండటం ఇష్టం లేక ఈ తక్కువరకం బట్టలు తీసుకున్నాను" అన్నదట. ఈ సంఘటనలో మంచి, చెడూ రెండూ ఉన్నాయి. అయితే నేను మీ దృష్టికి తీసుకురావాలనుకుంటు ఓ ప్రత్యేకమైన విషయమేమంటే – ఇవ్వటానికి మేము సిద్ధంగా ఉన్నా తీసుకోటానికి పాస్టరమ్మగారి ఆలోచనా స్తితి అందుకు సిద్ధంగా లేదు. దయచేసి ఆ ఒక్క విషయాన్ని మాత్రమే ఈ సంఘటనలో గుర్తించండి. అనేకసార్లు చాలా మంది దేవుని బిడ్డలు ఇలానే ఉంటారు. దేవుడు నన్ను ఆర్థికంగా దీవిస్తాడు తద్వారా నేను అనేక మందికి ఆర్థికంగా చేయూతనివ్వటానికి, సాయపడటానికి, ఆర్థిక ఆశీర్వాదాలు అనేకమందికి పంచి ఇవ్వటానికి దేవుడు నన్ను సాధనంగా వాడుకుంటాడు అని నమ్మలేరు.

వ్యక్తిగతంగా నా జీవితంలో దేవుడు నన్ను ఆర్థికంగా ఓ సాధారణ పరిస్థితినుండి ఆశీర్వదించాడు గనుకనే అనేక గ్రామాలలో ప్రార్ధన మందిరాలు నిర్మించే భాగ్యాన్ని, అనేక మంది అనాధ, పేద పిల్లలకు చేతనయినంత మట్టుకు అండగా నిలవటానికి, కొందరు పేద విధవరాళ్లకు సాయం చేయటానికి గాని సువార్త సభలు నిర్వహించటానికి గాని ప్రభువు కృప చేశారు. అస్సలు నేనే కటిక పేదరికంలో జీవిస్తూ ఉంటే ఇతరులకు ఆర్థికంగా నేనేమి చేయలేను కదా! దేవుని బిడ్డగా నీ ద్వారా అనేక మంది సహాయం పొందాలంటే నీవు దీవించబడటమే దేవుని చిత్తము. ఆ దేవుని చిత్తాన్ని నీ జీవితంలో జరిగించటానికి నీవు దేవుని వాగ్దానాల మీద ఆధారపడాలి, కావాల్సిన శక్తి, సామార్ధ్యాలను, జ్ఞానమును ప్రభువు వద్దనుండి పొందుకోవాలి. దేవుని వాక్యం ఈ విధంగా తెలియ జేస్తుంది. ***ద్వితి. 8.18 – మీరు భాగ్యము సంపాదించుకొనుటకై మీకు***



***సామర్థ్యము కలుగజేయువాడు ఆయనే.*** గమనించాలి, భాగ్యము అంటే నీవుండే స్థానము, నీకున్న పలుకుబడి, నీ ఆర్థిక స్తోమత. దేవుడు నీకిచ్చిన శక్తిసామర్థ్యాల ద్వారా నీవు ఫలితాన్ని పొందుకోగలవు. ఆ శక్తిని నీవు కలిగిఉండాలంటే 5 విషయాలు గమనించాలి, నీవు చేయాలి.

1) ఆలోచన, ప్రణాళిక – ఒక ప్లాన్ లేకుండా ఏ విషయంలోనూ నీవు విజయం సాధించ లేవు – ***సామె 21.5 శ్రద్ధగలవారి యోచనలు లాభకరములు.***

2) క్రమబద్ధమైన పని – నీవు ఏ మేరకు అభివృద్ధిని సాధిస్తున్నావో కొలుచు కోవాలి

3) కష్టపడి పని చేయాలి – నిరంతరమూ ఆనందాన్నిచ్చే ఆస్తిని దేవుడే ఇవ్వగలడు. కష్టించి పనిచేయటానికి కృప చూపుతాడు. ***సామె 13.11 కష్టము చేసి కూర్చుకొనువాడు తన ఆస్తిని వృద్ధిచేసికొనును.***

4) మనస్ఫూర్తిగా చేయాలి – దేవుని చిత్తానుసారంగా, దేవుని ద్వారా ఇవ్వబడిన నీ పనిని మనస్ఫూర్తిగా చేయాలి. ***కొలస్సి 3.23 – మీరేమి చేసినను అది మనుష్యుల నిమిత్తము గాక ప్రభువు నిమిత్తము మనస్ఫూర్తిగా చేయండి.***

5) ప్రతిఫలము – నీవు దేవుడిచ్చిన ఆలోచనతో, ప్రణాళికతో, దేవుడిచ్చిన శక్తిని బట్టి కష్టించి, మనస్ఫూర్తిగా చేశావు ప్రతిఫలం అనుగ్రహించేదికూడా దేవుడే. ***1 కొరింథి 3.14 – పునాదిమీద ఒకడు కట్టిన పని నిలిచిన యెడల వాడు జీతము (ప్రతిఫలము) పుచ్చుకొనును. నీ ఆత్మ వర్ధిల్లుచున్న ప్రకారము నీవు అన్ని విషయాలలో వర్ధిల్లుతావు. 3 యోహాను 2.*** ఆత్మలో కుళ్లిపోకూడదు. దేవుని వాక్యం యాకోబు 2.17 చదువుతాము – ***క్రియలు లేని విశ్వాసము మృతము.*** నీవు అభివృద్ధిని సాధించాలంటే దేవుని వాక్యానుసారమైన విశ్వాసాన్ని నీవు ఎప్పుడు ఒప్పుకుంటూ, దానినే మాట్లాడుతూ వెల్లడి చేస్తూవుండాలి. ఇందుకు 5 విషయాలు లేదా సూత్రాలు అభ్యసించండి.

1. దేవుడిచ్చే జ్ఞానాన్ని బట్టి నేను జ్ఞానయుక్తమైన తీర్మానాలే చేసుకుంటాను.
2. దేవుడిచ్చే శక్తిని బట్టి నేను కష్టపడి పని చేస్తాను. భవిష్యత్తుకోసం, అనుకోకుండా వచ్చే ఖర్చులకోసం నేను కొంత డబ్బును దాస్తాను.
3. నిర్ణయించుకున్న బడ్జెట్‌లోనే నేను ఖర్చు చేస్తాను..
4. నేను చేసే పనిలో ఆత్మ నడిపింపును కలిగి ఉంటాను.
5. నేను సంపాదించన దానిని దేవుని సేవకోసం, దేవుని రాజ్య విస్తరణ ఖర్చు చేస్తాను.

మన జీవితాలు, ఆలోచనలు, ప్రణాళికలు ప్రభువు నామ మహిమార్థం ఉండటానికి దేవుని దీవెనలు మీ మీద సదా ఉండును గాక!


**ప్రభువునందు మీ సోదరుడు**

**దేవసహాయం దండల**

ఈ మాసపు ప్రసంగం :

# పరదేశి

ఆచార్య ఆరార్కే



గుర్ (Gur) dwell, గుర్ అనగా నివసించు లేదా తాత్కాలిక పౌరసత్వం. నిర్గమ 23:9. 'గుర్'ను బాధించకూడదు. పరదేశి మనసెలాంటిదో మీరెరుగుదురు. మీరు ఒకప్పుడు ఈజిప్టులో పరదేశులు, పరవాసులే గదా! 1 దిన 29:15 లో దావీదు అన్నాడు "మా పితరులందరివలెనే నీ సన్నిధిలో అతిధులము, పరదేశులము". యెషయా 65:14 లో దేవుడంటున్నాడు "నా సేవకులు హృయానందముచేత కేకలు వేస్తారు". దైవసేవకుల స్వరం గంభీరమై తమ ఆనందాన్ని వెల్లడిచేస్తుంది. ప్రార్ధనలో కూడా పాడవచ్చు. అది ప్రభువుకు మహిమ, ప్రార్ధనలో సమర్పణా భావం వ్యక్తం కావాలి. ప్రభువుకు నీవు లొంగిపోవాలి. యేసు తన అవతార మందు తనను తాను రిక్తునిగా చేసుకున్నాడు. గనుక దేవుడు ఆయనను ఎంతో హెచ్చించాడు. ప్రభువును వెంబడించటంలో ప్రార్ధనా మనస్సుంది. నీ శరీర జీవాత్మలు ప్రార్ధనలో ఆయనను వెంబడించే అనుభూతి పొందుతాయి. ఈ సృష్టిలోని సమస్తము నీదే అనుకో, దాన్ని దేవునికి సమర్పిస్తు ప్రభూ ఇది చిన్న కానుక అని చెబుతావు. సమర్పణ నీ శరీరాన్ని, జీవమును ఆత్మకూ ఆయునకు వశం చేస్తుంది. సంక్లిష్ట పరిస్థితిలో నీ ప్రార్ధన సమర్పణానుభవంతో శిఖరాన్ని చేరు కుంటుంది. సర్వ కాల సర్వావస్థల్లో



ఆనందించే కృప ప్రార్ధనలోనే మనకు ప్రాప్తిస్తుంది. ప్రార్ధనాత్మను ఆర్పకుండా ఎడతెగక ప్రార్ధన మనస్సు కలిగి ఉండటం అభ్యసించాలి. ప్రార్ధన అంటే దేవునితో సహకరించటమే, దేవుని చిత్తములో సహకరించే అభ్యాసమే ప్రార్ధన. దేవుడు తన శక్తిని మనతో పంచుకోవటానికి, దేవుని సజీవశక్తి ఇతరుల్లోకి ప్రవహించటానికి మనం ఆయన సాధనమును, వాహకము అవుతాము. "తనవు నాదిదిగో గైకొనిమీయో ప్రభువా నీ పనికి ప్రతిష్టించు మీ" ఇది మన విశ్వాస ప్రార్ధన. మన ప్రార్ధనలు మన జాతి మొత్తాన్ని ఎంతో ప్రభావితం చేస్తాయి!

## వాగ్ధానాలు :

యెషయా 57:15 "నన్ను నమ్ము కునేవారు దేశాన్ని స్వతంత్రించు కుంటారు. నా పరిశుద్ధ పర్వతాన్ని స్వాధీన పరచు కుంటారు" అంటున్నాడు దేవుడు. సంఖ్యా 13:30. కాలేబు అన్నాడు. మనము నిశ్చయంగా వెళ్తాము దానిని స్వాధీనపరచు కుంటాము. దానిని జయించటానికి మన శక్తి చాలు! కాలేబు విశ్వాసం జయించింది. సంఖ్యా14:24. దేవుడు కాలేబును ప్రశంసిస్తూ అన్నాడు! నా సేవకుడైన కాలేబు పూర్ణ మనస్సుతో నన్ను అనుసరించిన హేతువు చేత అతడు పోయిన దేశములోకి అతణ్ణి ప్రవేశపెడతాను. హోషెయ 14:4, వారు విశ్వాస ఘాతకులు కాకుండా నేను వారిని గుణపరుస్తాను. వారి మీద ఉన్న నా కోపము చల్లారింది. మనస్ఫూర్తిగా వారిని స్నేహిస్తాను. ఫిలేమోను 16 వచనంలో పౌలు ఒనేసీమును పంపిస్తూ ఇతణ్ణి బానిసగా కాక సహోదరుణ్ణిగా చేర్చుకోవలసిందని హెచ్చరించాడు. అందరినీ ఎట్టి వివక్షత లేకుండా సోదరీ సోదరులుగా మనం గుర్తించాలి. 1 పేతురు 3:7 అటువలెనే జీవమనే కృపావరములో మీతో మీ భార్యలు పాలివారు. వారిని సన్మానించండి, జ్ఞానము చొప్పున వారితో కాపురం చెయ్యండి.

## విజయ మార్గం :

ఎజ్రా 7:6 ఎజ్రా దేవుడు అనుగ్రహించిన దర్మశాస్త్ర మందు ప్రవీణత నొందిన శాస్త్రి. అతనికి దేవుడైన యెహోవా హస్తము తోడుగా ఉన్నందున అతడు ఏ మనవి చేసినా, రాజు అను గ్రహిస్తాడు. 1 రాజు 2:2–3. దావీదు సొలోమోనుకు బాధ్యతలు అప్పగిస్తూ ఇచ్చిన హెచ్చరిక! ధైర్యము తెచ్చుకో నిబ్బరం కలిగి ఉండు, దేవుడు అప్పగించిన దాన్ని కాపాడు. ఆయన మార్గములను అనుసరించి నడుచు కుంటే నీవు ఏ పనికి పూనుకున్నా, ఎక్కడ తిరిగినా, అన్నిటిలో వివేకముగా నడుచు కుంటావు. ధర్మశాస్త్ర మందలి కట్టడ లను ఆయన నియమించిన ధర్మమంతటిని

ఆయన న్యాయవిధులను శాసనములను గైకొనాలి మనం దేవుని రాజ్యాన్ని బోధిస్తున్నాము. మత్తయి 17:20 లోని ఆవగింజంత విశ్వాసం చాలు. అనగా ఆవగింజ చిన్నదైనా దానిలో జీవముంది. లోకమును జయించే విజయము మన విశ్వాసమే. 1 యోహాను 5:4. యేసు ద్వారా మనకు కృపాసత్యములు ప్రాప్తించాయి. యేసు మన కొరకు కృప, సత్యము అయ్యాడు.

### ఆత్మ వరం :

యేసు సత్యావతారం. ధర్మశాస్త్రం మంచిదే గాని అది మనలను మంచివారిని చేయ జాలదు. యేసు మనలను కొత్తజన్మ ద్వారా మంచివారిని చేయటానికి వచ్చాడు. మనకు జీవజల మివ్వటానికి ఆయన వచ్చాడు. యేసు క్రీస్తును ఎరిగి ఉండటమే నిత్యజీవం. ఎరుగుట అంటే బైబిలు పరిభాషలో భార్యా భర్తల మధ్య సన్నిహిత సంబంధం, హెబ్రీ 13:8. యేసుక్రీస్తు నిన్న నేడు సదాకాలము ఒకే రీతిగా ఉన్నాడు. ప్రథమ శతాబ్ధపు క్రైస్తవులు యేసును ఎలా ఎరుగుదరు? మనమూ అలాగే ఎరిగి ఉండాలి. యేసు సజీవ స్పర్శ నిన్నానేడూ ఒకటే. సజీవ క్రీస్తు నీలో నాలో ఉంటే మనము దేవుని దృష్టిలో సజీవులమే. యేసు ఆదరణ కర్త. పరిశుద్ధాత్మ మరొక ఆదరణ కర్త యేసు ప్రభువు స్థానాన్ని పరిశుద్ధాత్మ మనలో నిర్వహిస్తాడు. పరిశుద్ధాత్మ మన మీదికి వస్తే మనము సాక్షులమై ఉండటానికి శక్తి పొందుతాము. పరిశుద్ధాత్మ మనల్ను పొందాలి. మనం పరిశుద్ధాత్మను పొందటం కాదు. అడిగినవానికి తండ్రి ఇస్తాడు. పరిశుద్ధాత్మ వరం కొందరు క్రైస్తవులకే పరిమితం కాదు. అందరికీ, పరిశుద్ధాత్మ పరిశుద్ధుడు!

### వారసులు :

యాకోబులాగా మనమూ ప్రార్థించాలి. నీవు నన్ను దీవించేవరకూ నిన్ను విడువను" ఆదికాండం 32:26. దేవుడు మనలోకి చూచినప్పుడు ఆయనకు ఏం కనబడుతుంది? అసలు నీవు ఎవరో ఆయన చూడవలసి వుందేమో? పేతురును చూచి దేవుడన్నాడు. నీవు అసలు పేతురువి, నీవు పిరికివాడివి కావు, నీకు ధైర్యశాలివిగా నాకు కనబడుతున్నావు అన్నాడు. భవిష్యత్తులో పేతురు ఏమి కాబోతున్నాడో ప్రభువు అప్పుడే చూస్తున్నాడు. సౌలు పౌలు అయ్యాడు. 1 యోహాను 3:2 మనమిక ఏమవుతామో అది ఇంకా ప్రత్యక్ష పరచబడలేదు గాని ఆయన ప్రత్యక్షమై నప్పుడు ఆయన ఉన్నట్లుగానే ఆయనను చూస్తాము గనుక ఆయనను పోలి ఉంటాము. నీవు నీవుగానే కొత్త గుర్తింపు పొందుతావు. 1 పేతురు 1:3 మన ప్రభువుకు యేసు క్రీస్తు తండ్రియైన దేవుడు స్తుతింప బడునుగాక, తన విశేష కనికరము చొప్పున మనలను మరల జన్మింపజేశాడు. దైవాశీస్సులు.



# పవిత్రతలో ఆనందం




**హృదయ శుద్ధిగలవారు ధన్యులు వారు దేవుని చూచెదరు. మత్తయి 5:8.**

హృదయం భావోద్రేకాలకు కేంద్రం. భయము, ప్రేమ, ధైర్యం, కోపం, ఆనందం, దుఃఖం, ద్వేషాలు హృదయానికి ఆపాదించ బడ్డాయి. ఒక వ్యక్తి మనస్సాక్షికి, జీవితానికి స్థానంగా "హృదయం" పిలువబడుతోంది.

### పవిత్రతకు స్థానం :

హృదయం ఆప్యాయతకు స్థానమైతే దేవునిపట్ల మన ప్రేమ శుద్ధమైనదై వుంటుంది. ఉద్దేశాలలో, కోరికలలో పవిత్రత వుండాలి. ఎందుకంటే మన హృదయంలో పాపాన్ని మన దేవుడు సహించలేడు. మనకు తెలిసి పాపం మనలను కలుషితం చేయనియ్యము.

మనం "హృదయ శుద్ధిని" కలిగి వుంటే, దేవుడు మనలను చేయమన్న మంచి పనులు చేయడానికి సిద్ధంగా వుంటాము. ఒక ప్రక్క మన హృదయాలు పాపం నుండి ఖాళీ చేయ బడాలి. అంతే కాకుండా మన మీద దాని పెత్తనం వుండకూడదు. మరోవైపు మన క్రియలలో మనం పరిశుద్ధంగా వుండి, పవిత్రమైన దానితో నింపబడాలి. **"కావున భూమిమీద నున్న మీ అవయవములను, అనగా జారత్వమును, అపవిత్రతను కామాతురతను, దురాశను, విగ్రహారాధనను, ధనాపేక్షను, చంపివేయుడి".**

**"మనము పాపము లేనివారమని చెప్పుకొనినయెడల, మనలను మనమే మోసపుచ్చుకుందుము; మరియు మనలో సత్య**

**ముండదు. మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగిన వాడును, నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును"** (1యోహాను 1:8-9).

## హృదయ దుష్టత్వం :

మన హృదయాలు అపవిత్రమైనవి. దాని ఫలితంగానే మన అంతరంగిక ఒత్తిడి, గర్వం, కోపం, ఆధ్యాత్మిక, మానసిక శారీరక రోగాలతో నిండివున్నాము. "పాపం పట్ల అసహ్యత ఎంత వరకు వుండదో అంత మటుకు మానవ శీలం విలువ తగ్గిపోతుంది." మన హృదయాలు పవిత్రంగా వుంటేనే తప్ప మనం సంపూర్ణంగా ఆనందించలేమని యేసయ్య చెబుతున్నాడు.

హృదయశుద్ధి, తిరిగి జన్మించుట వలన కలిగే ఫలితమే! మనకు క్రీస్తు రక్తం చేత శుద్ధిచేయబడి, క్షమించబడి, నీతి మంతులుగా తీర్చబడిన నూతన హృదయాలు అవసరం. పరలోక రాజ్యంలో ప్రవేశించడానికి ఖచ్చితంగా హృదయ శుద్ధివుండాలి.

ప్రియ సహోదరీ! సహోదరుడా! నీవు ఆనందంగా వుండాలనుకుంటున్నావా? నీ మనస్సులో కూడా పవిత్రంగా వుండాలని దేవుడు కోరుకుంటున్నాడు. "పరిశుద్ధాత్మచే పరీక్షించబడే ఆలోచనలే పరిశుద్ధమైన ఆలోచనలు." ఏవి పవిత్రమైనవో ఏవి మాన్యమైనవో...వాటి మీద ధ్యాన ముంచండి (ఫిలిప్పి 4:8).

మన ఆలోచనలు చెడ్డవైతే, మన క్రియలు కూడా చెడ్డవౌతాయి. ఒక వేళ మన ఆలోచనలు దైవికమైతే, మన జీవితాలు కూడా దైవికంగా వుంటాయి. "ఆలోచన క్రియకు ప్రాణం." క్రియకు మూలం ఆలోచన. దేవుని దృష్టిలో పాపపు తలంపులు కూడా పాపపు క్రియంత గొప్పవే! ప్రతి దిక్కారం పాపపు ఆలోచనలతోనే ఆరంభ మవుతాయి. శుద్ధ హృదయులమై మనం క్రీస్తు నొద్దకు తప్పక రావాలి. దేవుడు మనలను పవిత్రంగా వుంచగలడు. శుద్ధహృదయం దేవుని నుండే వస్తుంది. అప్పుడే నీవు దేవునిలో ఆనందించ గలవు. కోపము, ఆగ్రహము, దుష్టత్వము, దూషణ, మీ నోటబూతులు అను వీటన్నిటిని విసర్జించుడి.. కాగా, దేవుని చేత ఏర్పరచ బడిన వారును పరిశుద్ధులును ప్రియులైన వారికి తగినట్లు, మీరు జాలిగల మనస్సును, దయాళుత్వమును, వినయమును, సాత్వికమును, దీర్ఘశాంతమును ధరించు కొనుడి. వీటన్నిటిపైన పరిపూర్ణ తకు అనుబంధమైన ప్రేమను ధరించు కొనుడి. (కొలస్సి 3:5-14).

## పవిత్రతకు అపార్థాలు :

హృదయశుద్ధి విషయంలో తప్పుడు అభిప్రాయం కలిగియున్నందుకే యేసు పరిసయ్యులను గద్దించాడు. "ఆయ్యో! వేషధారులైన, శాస్త్రులారా, పరిసయ్యులారా, మీరు సున్నము కొట్టిన సమాధులను పోలియున్నారు. అవి వెలుపల శృంగారముగా అగుపడును గాని, లోపల చచ్చిన వారి ఎముకలతోను సమస్త కల్మషముతోను నిండియున్నవి. (మత్తయి 23:27). వారి హృదయంలో వున్న నైతిక మాలిన్యమును బట్టి, అవినీతిని పైపైన ఆచరించే మతం శుభ్రం చేయడంలో శక్తిహీనంగా వుండింది. కాబట్టి పరిసయ్యులు ఆనందించలేక పోయారు.

దేవుడు బయటి క్రియల కంటే లోపటి వాటిని లోతుగా చూస్తాడని యేసయ్య బోధించాడు. ఆయన హృదయాన్ని వెదికి, పరిశీలిస్తాడు. ఆయన మనం చేసే పైపై మంచితనాన్ని, పైపై చెడును బట్టి తీర్పు తీర్చడు. ఒక శస్త్ర చికిత్స చేసేవానిలా ఆయన మన అంతరంగంలోకి వెళ్ళి పరిశోధిస్తాడు. దేవుడు మన హృదయాలను పరిశోధిస్తున్నప్పుడు" హృదయం అన్నిటి కంటే మోసకరమైనది, అది ఘోరమైన వ్యాధికలది. దాని గ్రహింప గలవాడెవడు? (యిర్మియా 17:9). ఆయన పరిశోధించు టకు ముందే మనలను మనం పరిశీలించు కొందాం! నీతి నిత్యము నిమ్మళమును ఆనందమును కలుగ జేస్తుంది. **దైవాశీస్సులు!**

## NINTY EIGHT (98) SCRIPTURAL SIGNS THAT INDICATE THE IMMINENT RETURN OF THE LORD JESUS CHRIST (2)

Collected By: **Bro.K.Paramanandam.** Tenali.

| | |
|---|---|
| 16. Evil imaginations. | Mark 7:21-23, Gen 6:5, |
| 17. Moral corruption. | I Cor 6:9,11, Rom 1:32 |
| 18. Voilence. | Gen 6:11, |
| 19. The days of Lot. | Luke.17:28-30, |
| 20. Perilous times. | 2 Tim 3:15, Rom 5:18, |
| 21. Lovers of self. | 2.Tim.3:1-6, |
| 22. Boasters. | 2.Tim.3:1-6, |
| 23. Covetousness. | 2.Tim.3:1-6, |
| 24. Pride. | 2.Tim.3:1-6, |
| 25. Blasphemies | 2.Tim.3:1-6, |
| 26. Disobedience to parents. | 2.Tim.3:1-6, |
| 27. Un thankfulness. | 2.Tim.3:1-6, |
| 28. Un holiness. | 2.Tim.3:1-6, |
| 29. Without natural affection. | 2.Tim.3:1-6, |
| 30. Truce Breakers. | 2.Tim.3:1-6, |

(to be continued)



# శ్రమ ఆశీర్వాదము

బ్రదర్ భక్త్‌సింగ్

**“నీతిమంతునికి కలుగు ఆపదలు అనేకములు వాటి అన్నిటిలో నుండి యెహోవా వానిని విడిపించును”** (కీర్త 34:19). అనేకమంది విశ్వాసులు మరియు దైవసేవకులు వివిధ రకములైన కష్టముల గుండా వెళ్లుట మనము చూస్తుంటాము. అవి ఎటువంటి బాధకరమైన మరియు కష్టమైనవి అయినప్పటికిని, వాటన్నిటి నుండి వారిని విడిపిస్తానన్న ప్రభువు వాగ్దానము జ్ఞాపకము చేసుకు న్నపుడు ఎంతో ఆదరణ కలిగిస్తుంది.

ఏ ఉద్దేశముతో దేవుడు మనకు అటువంటి దుఃఖకరమైన శ్రమలను అనుమతించాడో గుర్తించుట మంచిది. దేవుడు శ్రమల ద్వారా మనకు నేర్పించుటకై ఆయన యొద్ద అనేక ఆత్మీయ పాఠాలున్నాయి.

ఈ శ్రమలు మనము కలిగియుండవలెనని దేవుడు కోరుచున్న ‘నీతి’ అనగా నేమో గ్రహించుటకు సహాయపడతాయి. మానవులముగా మనము మన స్వంత నీతిని కల్గియుండుటకు ప్రయత్నిస్తాము. మరియు దానిలో మనము దౌర్భాగ్యముగా ఓడిపోతాము. నిత్యత్వమునకు నిలిచి యుండునట్టి ఒకే ఒక నీతియైన తన నీతిని మాత్రమే మనము స్వతంత్రించు కొన వలెనని ప్రభువు కోరిక. ప్రభువైన యేసుక్రీస్తును మన స్వంత రక్షకునిగా అంగీకరించి నప్పుడు మాత్రమే దీనిని పొందుతాము. అప్పుడు ఆయనే మన నీతియగును. “... క్రీస్తు యేసు... మనకు నీతి ఆయెను” (1 కొరింథీ. 1:31). యోబు అన్ని విషయాలలో యధార్థ వర్తనుడును న్యాయవంతుడునై దేవునియందు భయ భక్తులు కలిగి చెడుతనము విసర్జించినవాడుగా కనబడును. (యోబు 1:1). అయినప్పటికిని, అతడు శ్రమలన్నిటి ద్వారా వెళ్లిన తరువాత **“వినికిడి చేత నిన్నుగూర్చిన వార్త నేను వింటిని అయితే ఇప్పుడు నేను కన్నులార నిన్ను చూచుచున్నాను. కావున నన్ను నేను అసహ్యించుకొని, ధూళిలోను బూడిదెలోను పడి పశ్చాత్తాప పడుచున్నాను”** (యోబు 42:5,6) అని అదే యోబు చెప్పుట మనము విందుము. అనేక బాధకరమైన శ్రమల ద్వారా వెళ్లిన తరువాతనే యోబు తన యొక్క స్వభావము ఎంత పాపము, చెడుగుతో నున్నదో చూచుకొనుట కారంభించాడు. పరిశుద్ధమైన, జీవించుచున్న మరియు నీతిగల దేవునితో గల వ్యక్తిగత అనుభవము ద్వారా మాత్రమే తాను నీతి మంతుడు కాగలడని గ్రహించ గల్గెను.


శ్రమల ద్వారా మనము బలమైన, క్రియా పూర్వకమైన, విశ్వాసమును పెంపొందించుకుంటాము. 1 పేతురు 1:7లో “నశించిపోవు సువర్ణము అగ్ని పరీక్షవలన శుద్ధపరచబడుచున్నది గదా? దానికంటె అమూల్యమైన మీ విశ్వాసము ఈ శోధనల చేత పరీక్షకు నిలిచినదై, యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు మెప్పును మహిమయు ఘనతయు కలుగు టకు కారణమగును” అని చదువుతున్నాము.

బంగారము, నబ్బు, నీళ్ళతో శుద్ధిచేయ బడలేదు. స్వచ్ఛమైనది మెరిసేదిగా కావాలంటే అది శుద్ధి చేయునట్టి అగ్ని ద్వారా అనేకమార్లు వెళ్ళాలి. అదే విధముగా మనము శ్రమల ద్వారా వెళ్లుట వలన మన విశ్వాసము బల పరచబడును.

కీర్తనలు 119:67లో “శ్రమ కలుగక మునుపు నేను త్రోవ విడిచితిని. ఇప్పుడు నీ వాక్యమునను సరించి నడుచుకొను చున్నాను.” అని చదువుతాము.

మనము దేవుని ఆజ్ఞలను, నియమాలను నేర్చుకొనుటకు దేవుడు శ్రమలను అనుమతిస్తాడు. మానవ సంబంధమైన ఏ పుస్తకము నుండియైనను దేవుని ఆజ్ఞలను మనము అర్థము చేసి కొనలేము. దేవుడు తన స్వంతమార్గములో మనకు నేర్పించును. ఈ విధమైన శ్రమలను గూర్చి దావీదు కీర్తనలు 119:71లో మాట్లాడుచున్నాడు. “నేను నీ కట్టడలను నేర్చుకొనునట్లు శ్రమ నొంది యుండుట నాకు మేలాయెను.” దావీదు అనుభవపూర్వకంగా శ్రమనొంది యుండటం మేలు అనిచెబుతున్నాడు. మన జీవితం ఎదుర్కొనే శ్రమలు మనకు మేలు చేస్తాయి. శ్రమ ఓర్పును ఓర్పు నిరీక్షణను కలుగ జేస్తుంది. శ్రమనొందిన క్రీస్తు అందరి కంటే అధికము హెచ్చించబడ్డాడని మరచి పోవద్దు.

ఈ శ్రమలు, మనలను సరియైన మార్గములో ఉంచును. మనము మానవ మాత్రులము, మన ప్రేమగల రక్షకుడు మనకొరకు నియమించిన బాట నుండి తొలగి పోతుంటాము. మనలను సరియైన బాటలో ఉంచు నిమిత్తమై ప్రభువు కొన్ని మార్లు మనకు శ్రమలను రానిచ్చును.



# డాక్టర్ జీసస్

శ్రీమతి. డాక్టర్. లిలియన్ స్టాన్లి

**డాక్టర్ జీసస్‌ను గూర్చి మీరు విన్నారా? ఆయన అసాధ్యమైన వాటిని సాధ్యపరచు వాడు! అన్ని సమయములలోను మీరు ఆయనను సంప్రదించవచ్చు. ఆయన అర్ధరాత్రి సమయమందు కూడా నిన్ను పరీక్షించుటకు సణుగుకొనడు.**

"ఆయన యందు ఆవగింజంత విశ్వాస ముంచు టయే" ఆయనను సంప్రదించుటకు నీవు చెల్లింపవలసిన రుసుము. పరలోక మందును, భూమి మీదను ఆయనకు సంపూర్ణ అధికారము ఉన్నది కాబట్టి ఆయన ఎంతో నిశ్చయముగా రోగులను పరీక్షించుటకు బాగుచేయుటకు యోగ్యత కలిగియున్నాడు. ఏ వైద్యుడును ఈ వైద్యుని వలె రోగులను పరీక్షించి బాగుచేయ లేడనుట ఎంతో నిజము. అటు వంటి స్వస్థతలు ముందెన్నడూ చూడలేదని అనేకమంది సాక్ష్యమిచ్చారు.

(మత్తయి 9:33).

మందులను నిర్ణీతకాలమున వాడమని ఆయనెన్నడును చెప్పడు. ఆయన తక్షణమే బాగుచేయును. ఆయన పలు రకాలైన ప్రశ్నలు వేసి కాలయాపన చేయడు కాని ఏ షరతూ లేకుండ స్వస్థపరుస్తాడు. ఆహారము తీసుకొనుటలో పథ్యము పాటించమని



ఆయనెవరిని బలవంతము చెయ్యడు. ఆయన ఆసుపత్రిలో గాయాలకు కట్టెడి కట్లు కనపడవు. అయిననూ ఆయన వైద్యము సంపూర్ణ స్వస్థత చేకూర్చును. ఆయన మన ఆత్మ మలినము లన్నింటిని పూర్తిగా కడిగి వేస్తాడు. ఆయన నొప్పిని కలిగించెడి ఇంజక్షన్ ఎన్నడూ చేయడు కాని ఒకసారి నెమ్మదిగా స్పృశిస్తాడు.

తన వద్దకు వచ్చే రోగుల యొక్క బలహీనతను గ్రహించుటకు, శోధన అనే వైద్య కళాశాలలో ఆయన పట్టభద్రుడు గనుక **సమయోచితమైన సహాయము కొరకు ఆయన యొద్దకు నీవు ధైర్యముగా వెళ్ళవచ్చును** (హెబ్రీ 4:15-16). అద్భుతములు చేయు ఎటు వంటి మందును ఆయన యిస్తారో అని నీవు ఆశ్చర్య పోయెదవు. ఆయన వాక్కే ఆయన యిచ్చే మందు. (కీర్తన 107: 20).

ఆయన ఆసుపత్రి ఎల్లప్పుడును జన సమూహముతో నిండియుండును కాబట్టి కొన్నిసార్లు ఆయనయొద్దకు వెళ్ళుటకు నీవు యింటి పైకప్పునుండి దిగవలసి వచ్చును. అయినప్పటికి ఆయన కలవరపడడు. రోగులు ఆయన యొద్దకు గొప్ప సమూహముగా వచ్చినప్పటికిని, ఎంత మాత్రము వారిపై కోపగింపక, **వారిమీద కనికరపడి వారిని బాగు పరుచును** (మత్తయి 14:1-4). **ఆయన రెక్కల క్రిందనే నీకు స్వస్థత కలుగను** (మలాకీ 4:2). తన యొద్దకు వచ్చే రోగులకున్న రోగములు తనకు సోకునేమో అని ఆయనెన్నడును భయపడడు. అందు చేత ఆయనెన్నడును ముఖమునకు గుడ్డ కట్టు కొనడు. ఈ లోకములో రోగిని సరిగా అర్ధం చేసుకొనే వైద్యుడు ఆయన మాత్రమే. నీవు వేసే ప్రతి ప్రశ్నకు ఓర్పుతో సమాధాన మిచ్చును.

రోగములను గుర్తించుటకు రక్త పరీక్షలు గాని, ఎక్స్‌రేలు గాని ఆయనకు అవసరము లేదు. నీవు నిర్మింపబడిన రీతి మరియు నీ జీవితమంతయు ఆయనకు తెలియును కాబట్టి కష్టపడి నిన్ను గూర్చి తెలుసుకొనవలసిన అవసరము ఆయనకు లేదు. (కీర్తన 103:14; యోహాను 1:48).

పండ్రెండేండ్ల నుండి రక్తస్రావము చేత బాధపడుచు, తనకున్నదంతయు వైద్యులకు ధారపోసినను స్వస్థత పొందని ఒక స్త్రీని గూర్చి నాకు తెలియును. ఆమె తన శరీరములో రక్తము లేకపోవుట వలన చాలా బలహీనమై బాగుపడతాననే ఆశ కూడా లేనిదై జీవిస్తూ వుంది. ఒక రోజున ఆమెకెవరో డాక్టర్ యేసు గూర్చి చెప్పారు. చివరిసారిగ ఆయన యొద్దకు వెళ్ళుటకు ఆమె నిశ్చయించు కొన్నది. ఆ గుంపు మధ్య వెళ్ళి, ఆయన వలన మేలు పొంది ఎవరికి తెలియకుండా వెళ్ళి పోవాలని తలంచింది. ఆయన దేనినైనను తనకు తెలియ కుండా చేయు వాడు కాడు. ఆయన "నీవు స్వస్థపరచ బడితివి, సమాధానము గలదానివై పొమ్ము" అని ఆమెతో చెప్పెను. డాక్టర్ యేసుయొద్దకు వచ్చే రోగులు పొందుచున్న స్వస్థతలను చూచి ఆ కాలములోనే జీవించిన డాక్టర్ లూకా -ఆయన (యేసు)నిజమైన వైద్యుడని అంగీకరించెను. పైన చెప్పిన సంఘటనతో సహా మరెన్నింటినో ఆయన నాకు చెప్పెను (లూకా 8:43-48).

వెన్నెముకకు సంబంధించిన రోగంతో పీడింపబడుచున్న ఒక స్త్రీ ఉంది. ఆమె నడుము వంగిపోయింది, ఏమాత్రమును నిలువబడ లేదు. డాక్టర్ యేసు ఆమె మీద చేతులుంచగానే ఆమె కీళ్ళన్ని సడలి ఆమె చక్కగ నిలువబడింది. నమ్ముటకు కష్టముగా ఉన్నది కదూ?

ఆయన వైద్యము ద్వారా సంతానము లేనివారు కూడా సంతానము పొంది యుండుట నాకు తెలియును. శ్రీమతి శారా అబ్రహాము బహు వృద్ధురాలగుట వలన చికిత్స పొందుటకు కూడా అవకాశము లేదు. స్త్రీ ధర్మము శారాకు నిలిచిపోయెను గనుక ఏవిధమైన వైద్యము వలన ఆమెకు ప్రయోజనము కలుగదు. నమ్మండి నమ్మక పొండి. ఆమె ఆయన యందు విశ్వాస ముంచుట ద్వారా తన తొంభైయేళ్ళ వయస్సులో ఒక కుమారుని కనెను. వివాహమైన ఎన్నో సంవత్సరముల తరువాత ఆమె గర్భము ధరించెను!

శ్రీమతి రాహేలు అందమైన స్త్రీ. ఈమె తనకు లేకుండ యితరులకు సంతానము కలుగుట చూచి అసూయపడి తన భర్తతో తగువులాడు చుండెడిది, చివరికి చనిపో వలెనని కూడా తలంచు చుండెడిది. కాని ఈ గొప్ప వైద్యుడు ఆమెను స్వస్థపరచి నందున ఆమెకు యిద్దరు కుమారులు కలిగిరి.

సర్వసాధారణముగా వైద్యులు తమ వృత్తిలోని రహస్యములను బయటకు చెప్పరు. కాని డాక్టర్ యేసు తన శిష్యులకు సమస్తమును తెలియపరచి, తనవలె వారును రోగులను స్వస్థపరచుటకు వారికి తర్ఫీదు నిచ్చెను. (లూకా 9:1). ఆయన ప్రజలు రోగములచేత పీడింపబడుట చూడలేక త్రోవ ప్రక్కనే వారిని స్వస్థపరచుటకు తన శిష్యులను అనేక ప్రాంతములకు పంపెను. నేను చూచి నంతవరకు అటువంటి కనికరము గలవాడెవడును లేడు. ఏ ఒక్కడును రోగియై యుండుట ఆయన కిష్టము లేదు. ఒక కుష్ఠరోగి ఆయనతో – నీకిష్టమైతే నన్ను స్వస్థపరచుమని వేడు కొనెను. అప్పుడు డాక్టర్ యేసు తన చెయ్యిచాచి వానిని ముట్టి – నాకిష్టమే, నీవు స్వస్థత పొందుమని అతనితో చెప్పెను.

ఈయన మంచినేర్పరియైన శస్త్ర వైద్యుడు కూడా! ఎంతో సులభముగా ప్రక్కటెముకను తొలగించుటలో ఆయన పాటించిన శస్త్ర చికిత్సావిధానమును బట్టి ఏ శస్త్ర వైద్యుడును ఆయనను మెచ్చుకొనక యుండలేడు (ఆది 2:21). ఆపరేషన్‌ను చేయుటకు ఆయన ఉపయోగించే పని ముట్టు(వాక్యమనెడికత్తి) ఇది **ప్రాణాత్మలను, కీళ్ళను, మూలుగులను విభజించునంత మట్టుకు దూరుచు హృదయముయొక్క తలంపులను, ఆలోచనలను శోధించును.** (హెబ్రీ 4:12). విరిగి నలిగిన హృదయ ములను ఈయన తప్ప ఏ శస్త్రవైద్యుడును బాగుచేయలేడు. ఆయన యొక్క వైద్య విధానమును యింకెక్కడా వినలేము (లూకా 4:18). నిజముగా ఈయన గొప్ప హృద్రోగ నిపుణుడు! ఆయనవలన హృదయ మార్పిడి ఆపరేషన్ చేయించు కొనినవారు నూతన స్వభావముతో జీవించెదరు(యెహె 36:26) ఆయన ప్రేమయే (హృదయ) గాయములను కుట్టుటకు ఉపయోగించు దారము.

ఆయన చేపట్టిన కేసులన్నిటిని గూర్చి వ్రాసిన యెడల, వాటిని భద్రపరచుటకు భూలోకము చాలదు (యోహాను 21:25). నేనాయనను మాకుటుంబ వైద్యునిగా ఏర్పరచుకొనుటను బట్టి ఎప్పుడూ విచారించ లేదు గనుక నీవు కూడా ఆయనను మీ కుటుంబ వైద్యునిగా ఎందుకు ఏర్పరచు కొనగూడదు?






(గత సంచిక తరువాయి)

పరలోకమంతా దేవునికి స్తుతి గానము చేయుచు తమ కిరీటములను ఆయన పాదములయొద్ద పెట్టుట ఆయన నమ్మకత్వ మునకు సాక్ష్యమై యున్నది. ఆయన చెప్పింది తప్పక చేస్తాడు.

సమస్తమునకు క్రీస్తు చాలినవాడని ఒప్పు కొనవలెను. 'భయపడకుడి మీరనేకమైన పిచ్చుకల కంటే శ్రేష్టులు. మనుష్యుల యెదుట నన్ను ఒప్పుకొను వాడెవడో పరలోకమందున్న నా తండ్రి యెదుట నేనును వానిని ఒప్పు కొందును. మనుష్యుల యెదుట ఎవడు నన్ను ఎరుగననునో వానిని పరలోక మందున్న నా తండ్రియెదుట నేనును ఎరుగ నందును" (మత్తయి 10:31-33).

అనేక సంవత్సరాలు పై వచనమును సభలలో ప్రయోగించాను. ప్రజలు ముందుకు వచ్చి క్రీస్తుని ఒప్పుకునేటట్లు చేయ దానికి నేను ఇలా ప్రేరేపించేవాడిని. "యేసూ నన్ను క్షమించు నీ యందు నేను విశ్వాసము ఉంచు చున్నాను'' అని బహిరంగముగా ఒప్పుకొనుట దేవునియందు పూర్తి నమ్మిక యుంచినట్లు కాదు. కోట్లాదిమంది అటువంటి ఒప్పుకోలు చేసినా అది వారికి నిరుపయోగముగానే యున్నది.

యేసు చెబుతున్న విషయం గ్రహించు టకు తాళపు చెవి. కీర్తన 31:19. "నీయందు భయభక్తులు గలవారి నిమిత్తము నీవు దాచి యుంచిన మేలు ఎంతో గొప్పది. నరుల ఎదుట నిన్ను ఆశ్రయించువారి నిమిత్తము నీవు

సిద్ధపరచిన మేలు ఎంతో గొప్పది."

ఈ ఒప్పుకోలు కేవలం లోకము వినుటకు కాక చూచుటకు అనుకూలము కావలెను! "తనకు స్తోత్రరూపమగు క్రొత్త గీతమును మనదేవుడు నా నోటనుంచెను. అనేకులు దానిని చూచి భయభక్తులు కలిగి యెహోవా యందు నమ్మికయుంచెదరు" (కీర్తన 40:3).

యేసుకు సాక్ష్యులైయుండుటను గూర్చి మనము మాట్లాడినప్పుడు మనకు తరచు వచ్చు దృశ్యం, వీధికూటములు, కరపత్రములు పంచుట, సాక్ష్యము చెప్పుట. ప్రియులారా ఇవన్నీ దీనిలో ఒక భాగమే.

కాని దేవునియొక్క వాస్తవమును గూర్చి సాక్ష్యము కొరకు లోకము చూచుటలేదు! పునరుత్థానమును గూర్చిన రుజువులు వెదకుట లేదు. సృష్టి క్రమమును వివరించు ఉపదేశము కొరకు చూచుట లేదు. ఉపద్రవములో, శ్రమలో, ఇబ్బందిలో, మరియు క్లిష్టపరిస్థితులలో దేవునిపై విశ్వాస ముంచి నిశ్చింతగా నిలుచు క్రైస్తవుల కొరకు లోకము కనిపెట్టు చున్నది. దేవుని పిల్లలు తమ దేవునిపై పూర్తి నమ్మకము యుంచుట ఈలోకము చూడవలసి యున్నది.

క్రైస్తవుని చూపించి లోకమిలా వ్యాఖ్యానించ వలసి యున్నది, "ఇదిగో, ఇతడే నిశ్చింతజీవి, కష్టకాలములో ఆయాసపడి భయముచేత కృంగిపోడు. రేపటినిగూర్చి చింతించడు ఎల్ల వేళలా విశ్వాసము కలిగివుంటాడు."

నీకు తెలిసినా తెలియకపోయినా – నీ కుటుంబమునకు, నీ పొరుగువానికి, క్రీస్తు నందు నీతోటివారికి అనుదినము నీవు సాక్ష్య మిస్తున్నావు. ఏదైనా ఒక క్లిష్టపరిస్థితిని నీవు ఎదుర్కొనుచున్నప్పుడు వారు నిన్ను చూస్తారు. మరియు నీ మాటలు వింటారు. తమలో తాము ఇలా అనుకుంటారు. "ఇతడు ప్రకటించి నది పాటిస్తాడా? ఈ యేసు ఇతడిని విడిచిపెడ తాడేమో? క్రీస్తుని ఒప్పుకొనని మనకువలె మాట్లాడుతాడా? లేక ప్రవర్తిస్తాడా?"

పరిస్థితులు ఇబ్బందికరమైనప్పుడు నీపెదవులనుండి ఎటువంటి మాటలు నీ చుట్టునున్నవారు వింటున్నారు? యెడతెగని విచారము ఒక విశ్వాసికి తగని సాక్ష్యము. దేవుడు నీ విషయములో తప్పిపోయాడేమోనని లోకము అభిప్రాయ పడేటట్లు చేస్తున్నావు. సమూయేలు తల్లియైన హన్నా ఆమె హృదయాన్ని ప్రభువుయొద్ద కుమ్మరించిన పిమ్మట ఆమె ముఖములో విచారమిక లేక పోయెను. (1 సమూ 15:18).

"యెహోవాయందు నమ్మికయుంచువారు కదలక నిత్యము నిలుచు సీయోనుకొండ వలెనుందురు" (కీర్తన 126:1).

సృష్టికర్తయైన గొప్ప దేవుడు మన పక్షమునున్నాడు. మహా గొప్పకార్యములు జరిగించు సమస్తమైన శక్తిగల సర్వోన్నతుడగు ప్రభువు మన పక్షమునున్నాడు. జీవితకాల మంతా ఇదే యేసు తన బిడ్డలకు నేర్పించ ప్రయత్నిస్తున్నాడు. దేవుడు నీ పక్షమునున్నాడు అను వాస్తవము మరియు దేవుని గొప్పతన మును గ్రహించమని ఆయన కోరుచున్నాడు. "నేను మొరపెట్టు దినమున నా శత్రువులు వెనుకకు తిరుగుదురు. దేవుడు నా పక్షమున నున్నాడని నాకు తెలియును" (కీర్తన 56:9).

"యెహోవా నా పక్షమునున్నాడు, నేను భయపడను నరులు నాకేమి చేయగలరు? యెహోవా నా పక్షమున వహించి నాకు సహకారియై యున్నాడు. నా శత్రువుల విషయమై నా కోరిక నెరవేరుట చూచెదను" (కీర్తన 118:6-7).

భయముకు మరియు చింతకు కీర్తన 124 పరిశుద్ధాత్మచేత మనకివ్వబడిన విరుగుడై యున్నది, "మనుష్యులు మనమీదికి లేచు నప్పుడు యెహోవా మనకు తోడైయుండని యెడల వారి ఆగ్రహము మనపైని రగులు కొనినప్పుడు యెహోవా మనకు తోడైయుండని యెడల వారు మనలను ప్రాణములతోనే మ్రింగివేసియుందురు. జలములు మనలను ముంచివేసియుండును. ప్రవాహము మన ప్రాణముల మీదుగా పొర్లిపారియుండును. ప్రవాహములై ఘోషించు జలములు మనలను ముంచివేసియుండును. ప్రవాహము మన ప్రాణము వేటగాండ్ర ఉరినుండి తప్పించుకొని యున్నది. ఉరి తెంపబడెను మనము తప్పించు కొనియున్నాము. భూమ్యాకాశములను సృజించిన యెహోవా నామము వలననే మనకు సహాయము కలుగుచున్నది.

దుర్వార్తలపట్ల నిర్లప్తధోరణి దేవుడు మన నుండి కోరుచున్నాడు. "వాని హృదయము యెహోవాను ఆశ్రయించి స్థిరముగా నుండును. వాడు దుర్వార్తకు జడియడు. వాని మనస్సు స్థిరముగా నుండును. తన శత్రువుల విషయమై తన కోరిక నెరవేరువరకు వాడు భయపడడు" (కీర్తన 112:7-8).

"పండుకొనునప్పుడు నీవు భయపడవు నీవు పరుండి సుఖముగా నిద్రించెదవు. అకస్మికముగా భయము కలుగునప్పుడు దుర్మార్గులకు నాశనము వచ్చినప్పుడు నీవు భయపడవద్దు యెహోవా నీకు ఆధారమగును. నీ కాలు చిక్కుబడకుండునట్లు ఆయన నిన్ను కాపాడును" (సామె 3:24-26).

నీ పూర్ణహృదయముతో దేవునియందు నమ్మిక యుంచుము. సైన్యముల కధిపతియగు యెహోవామీద పూర్తిగా ఆనుకొనినప్పుడే భయాందోళనల నుండి నీవు స్వతంత్ర పరచబడెదవు. నిన్ను సృష్టించిన ఆయన యందు విశ్రమించండి. భయపడవద్దు. ఇదిగో సదాకాలము మీకు తోడుగా నున్నానని ఆయన చెబుతున్నాడు.

## గనుక ఆల్ కరెక్టుగా వ్రాసినవారి పేర్లు

వి. జడ్సన్– అమీనాపురం, శ్రీమతి. హెచ్. సరళమ్మ –చాగలమర్రు, శ్రీమతి సుశీల వెంకటరత్నం– హన్మకొండ, డి.డి.డి.ఎ. మణి – విశాఖపట్నం, పి. నయోమి– బెంగుళూరు, బి. రెజీనా– నెల్లూరు, యం. ఝాన్సీశాంతకుమార్ – వరంగల్, వి. యల్. ప్రసూనాంబ రామకృష్ణ, కె. శౌశీల్య, వై. ఎస్తేరమ్మ, వై. మాణిక్యం– కంచికచర్ల, యి. దీనమ్మ– ఖమ్మం, ఫెయిత్ రాజామణి –కడప, కె. విమల –కొత్తవలస, శ్రీమతి. హెచ్. ఫ్లారెన్సమ్మ– చినదోర్నాల, జె. ప్రసాదరావు– రంపచోడవరం, యస్. దేవమ్మ– ఎమ్మిగనూర్, ఎస్. జోనాతాన్ మాథ్యూస్– ఒంగోలు, వి. దిలిప్‌కుమార్ –అచంట, ఆర్. జయమ్మలాబాను – గుంతకల్, జె. ప్రశాంతకుమారి– గుంటూరు, డి. ఎస్తేరు విజయప్రసాద్–అనంతపురం, యం. సుమలత ఏంజల్–కర్నూలు, జి. హేమలత– రాజంపేట, జి. రిబ్కమ్మ, జి. పాల్–కలశపాడు, ఎ. మునిరాజు– కడప, జి. ఎస్. సునీతరావు, జి. శారాసుగుణమ్మ– బద్వేల్, శ్రీమతి కె. కనకమ్మ, బి. కెంపు రత్నకుమారి– హన్మకొండ, టి. దీనమ్మ క్రిస్టొఫర్– వరంగల్, వి. ఫ్లారెన్స్ –దొండపాడు, శ్రీమతి బి. మాధవిఅశోక్, – హైదారాబాద్, మణితా ప్రభాకర్ – నంద్యాల, డి. సుందర్‌రాజ–కుప్పం, శ్రీమతి సునంద ఏసుపాదం– మదనపల్లె,

నా ప్రభువు సదా స్తుతిపాత్రుడు. నా పేరు భారతి. భారత దేశమంతటా సాక్షము పంచాలని ప్రభువైన దేవుడే నాకీ పేరు పెట్టారని నమ్ముతాను.


## నా బాల్యం, క్రీస్తులో విశ్వాసం!

మాది నిష్టగల్గి అన్ని ఆచారాలు పాటించే కుటుంబం. ఏటేటా, పుణ్యక్షేత్రాలు దర్శించి, పండుగలు, పబ్బాలు జరిపించుటలో సరదాగా బాల్యం గడిచింది. నా బాల్య జీవితంలో అలవడిన దేవుని భయం క్రీస్తును నమ్మిన విశ్వాసిగా, లోతైన భక్తిలో క్రీస్తును ప్రేమించే అనుగ్రహాన్నిచ్చింది.

ఏ అనుభవమైనా క్రీస్తులో వ్యర్థం కాదు. మా నాన్నగారు పొలం పని చేసేవారు. మాకు పాడి గేదలుండేవి. ఒక రోజు పాలు పితుకుచుండగా పాలు బదులు రక్తం పడగా భయపడ్డాము. మాకు సమీపంలో సువార్త ప్రకటించే క్రైస్తవ సహోదరునికి పాలు బదులు రక్తము వస్తున్న విషయం చెప్పగా ఆయన ప్రార్థన చేశారు. మా కుటుంబము, గ్రామమంతా ఆశ్చర్యపడురీతిగా దేవుడు అద్భుతము జరిగించాడు. ప్రార్థించిన వెంటనే గేదె పాలిచ్చింది. ఈ అనుభవం మా నాన్నగార్ని దేవుని గూర్చి అలోచించేట్లు చేసింది.యేసును రక్షకునిగా అంగీకరించారు

మా నాన్న పాపక్షమాపణ పొందారు. రక్షణ, బాప్తిస్మము పొంది స్థిరపడిన విశ్వాసిగా దేవుని ప్రేమచేత బలవంత పరచబడి దైవసేవకుడయ్యారు.

నేను బాల్యములో మా నాన్నగారి భక్తి జీవితాన్ని గమనించినప్పటికీ నామకార్థం గానే ఉన్నాను. నా పదవయేటనుండి




క్రీస్తుపై ఆసక్తి మాత్రము ఉన్నది. విగ్రహాలకు దూరముగా ఉన్నాను. మా నాన్నగారు రక్షణకోసం ప్రార్థిస్తున్నారు. ఆయన హెచ్చరిక ఫలితముగా రక్షణ గూర్చి వివరముగా తెలిసుకున్నాను. క్రీస్తు సిలువపై విలువైన రక్తధారలలో నా పాపములను ప్రక్షాళన చేసుకొనిన నా జీవితము ఆ క్రీస్తుకు సంపూర్ణముగా నా యుక్తవయసులో సమర్పించు కొన్నాను.

యెషయా 49:8 “అనుకూల సమయమందు నేను నీ మొర ఆలకించి నీకు ఉత్తరమిచ్చితిని. రక్షణ దినమందు నిన్ను





ఆదుకొంటిని. నిన్ను కాపాడి ప్రజలకు నిబంధనగా నియమించితిని.” యీ వాక్యము ద్వారా నాకు రక్షణ స్థిరతతోపాటు ప్రజలకు నిబంధనగా సేవచేయాలనే ఆశ ప్రభువు కలిగించారు. ఉపవాస ప్రార్థన నిత్యకృత్యాలుగా మారాయి. ఆ విధంగా క్రీస్తును వెంబడించే రోజుల్లో నా వివాహం శ్రీ చంద్రమౌళి గారితో నిశ్చయమైంది. సహృదయుడు, ప్రభుత్వ ఉద్యోగిని దేవుడే నాకు నిర్ణయించినారు. క్రైస్తవ వివాహం కాదు. నా హృదయంలో ప్రభుని ఘనపర్చలేదని దుఃఖ పడ్డాను. నా భర్తను క్రీస్తు రక్షణ లోనికి తెచ్చుకోవాలని దృఢముగా ప్రార్థించాను ప్రార్థనకు జవాబు దొరికింది. ప్రభువు కృపలో నా భర్తను నా విశ్వాసంలోనికి మళ్ళించు ధన్యతనిచ్చారు. బైబిలు వాక్యాలు, సత్యాలు మమ్మును ఆనందింప జేసేవి. దైవవాక్యాల్ని దివారాత్రులు ధ్యానిస్తూ, మా జీవితాలను సజీవయాగాలుగా దేవునికి సమర్పించు కొన్నాము.

## భర్త వ్యాధి నివారణ :

అకస్మాత్తుగా నా భర్తకు అనారోగ్యము వాటిల్లినది. వైజాగ్ నుండి విజయవాడ వచ్చినాము. పరమవైద్యుడు అయిన క్రీస్తు పాదాలుపట్టుకొని ఉపవాసములో ఆరు రోజులు గోజాడి మొఱ్ఱపెట్టాను. ప్రభువా! నా భర్తను బ్రతికించు లేకపోతే నన్ను తీసుకో అని ప్రాధేయపడ్డాను. ప్రార్థన చేసిన తర్వాత నా హృదయములో కాస్త నిబ్బరం కలిగినది. దైవవాక్యములో వాగ్దానాలు మంచి బలమిచ్చాయి. దేవుని ప్రేమ కలిగి యున్నయెడల మరణమైన హింస అయినా ఏదీ దూరం చేయదనియు విశ్వసించాను. దేవుడే నా భర్తను తప్పక స్వస్థపరచగలడని నమ్మాను. నిండు మనస్సుతో చేసిన ప్రార్థనకు ఫలితంగా నా భర్త స్వస్థపరచారు.

నేటి వెలుగులో రేపటి నిరీక్షణలో క్రీస్తు నామాన్ని, వాక్యాన్ని అనుసరిస్తూ సాక్షులుగా సాగుచున్నాము.యెషయా40:31 ‘యెహోవా కొరకు ఎదురు చూచువారు నూతన బలము పొందుదురు. వారు పక్షిరాజుల వలె రెక్కలు చాపి పైకి ఎగురుదురు. అలయక పరుగెత్తు దురు. సొమ్మసిల్లక నడిచి పోవుదుర’ ను వాగ్దాన ప్రకారం ఆయన సాక్షులుగా ప్రభువు మమ్మును నిలుపు కున్నారు.

దేవుడు మాకు మగబిడ్డనిచ్చినపుడు దేవుని సేవకై ప్రతిష్ఠించాను కాని బాబు పెద్దవాడై వేదాలు ఉపనిషత్తులు అంటూ బుద్ధుని వెంబడించడం బాధ కలిగించింది. చివరకు మా కుమారుని ప్రభువును తెలుసుకొని రక్షించబడ్డాడు. దేవుడు మంచి ఉద్యోగ మిచ్చారు.

అమెరికాలో వున్న కుమార్తె అల్లుడు, దేవుడు వారికిచ్చిన బహుమానం పుత్రిక వారిని చూచుటకు అమెరికా వెళ్ళడానికి ప్రభువు కృపనిచ్చారు. అనేక ప్రాంతాల్లో దేవుని గొప్ప కార్యాలను చూచాము.

‘ఈతరంలో యేసుసాక్షులు’ రచయిత శ్రీమతి గ్రేస్‌విజయగారితో ఫోన్ పరిచయం ఇంకా అనేకమంది గొప్పవిశ్వాసులతో పరిచయం కలిగింది. మిగిలిన జీవితమంతా ఆయన ఘనమైన సువార్త ప్రకటించాలనేదే నా జీవితాశయం. ప్రభువు ఈ సాక్ష్యాన్ని తన నామమహిమార్థమై చేయును గాక!

# బైబిలు సిద్ధాంత సత్యములు



## క్రీస్తులో పరిశుద్ధుల యోగ్యమైన నడత

"కాబట్టి మీరు.. ప్రేమతో ఒకనినొకడు సహించుచు, మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణ వినయముతోను సాత్వికముతోను నడుచు కొనవలెను" ఎఫెసి 4:1-2.

విశ్వాస సిద్ధాంత సూత్రములకును, విశ్వాసి అనుదిన నడవడికిని మధ్య సన్నిహిత సంబంధమున్నట్లు దేవుని వాక్యము తెలుపుచున్నది. మొదటిది క్రైస్తవ జీవితమునకు మూలాధారము. రెండవది జీవిత విధానమును సూచించును. విశ్వాసము, క్రియలు ఈ రెండింటికి మధ్యగల సంబంధము ప్రాముఖ్యమైనది. యాకోబు 2:14, 17,26. స్థిరమైన దృఢమైన విశ్వాసముయొక్క ఫలితమే భక్తిగల, క్రీస్తును బోలిన నడవడి.

### 1. యోగ్యమైన నడత, దాని ప్రాముఖ్యత

1. క్రైస్తవుని ఉత్తమమైన నడవడి అతి ప్రాముఖ్యమైనది. మన విశ్వాసముయొక్క నిజస్వరూపమును చూపించుటకు, క్రీస్తు రక్షణ సువార్త యందలి శక్తిని అగపరచుటకు ఇది గొప్ప సాక్ష్యాధారముగా నిలుచుచున్నది. మత్తయి 5:16, ఫిలిప్పీ 2:15-16. 1 పేతురు 4:1-2. నామకార్థ క్రైస్తవుల పొందికలేని జీవితము క్రీస్తు వనికి ఆటంకముగా నున్నది. రక్షింపబడని వారిని ఆయన యొద్దకు నడిపింపకుండ చేస్తున్నది ఫిలిప్పీ 3:18-19, రోమా 2:24.

2. తమ అనుదిన జీవితములో ఇశ్రాయేలీయుల నడవడి ఏ విధముగా వుండవలెనో, తోటి మానవులపట్ల వారి విధులనుగూర్చి, పాత నిబంధనలో దేవుడు సవిస్తరముగా తెలిపినాడు. క్రైస్తవులు తమ అనుదిన జీవితములో వీటిని అనుసరించ వలెను. అభ్యసించవలెను. మీకా 6:8, లూకా 16:29.

3. సత్ప్రవర్తన యొక్క ఆవశ్యకతను గూర్చి మన ప్రభువు నొక్కి చెప్పినాడు. అందునుగూర్చి ఆయన చేసిన బోధ బహు విపులముగా నున్నది. సక్రమమైన జీవిత విధానమే కొండమీద ప్రసంగము యొక్క ముఖ్యాంశము. మత్తయి 5:48, 7:12. ప్రభువు తన శిష్యులకు చేసిన ఉపదేశ సారమంతయు వారి జీవిత విధానమునకు సంబంధించినది. యోహాను 13:35.

4. అపోస్తలుల పత్రికలలో ఎక్కువ భాగము విశ్వాసుల యోగ్యమైన నడవడిని గూర్చిన హెచ్చరికలతో నిండియున్నవి. మన రక్షకుడగు దేవుని ఉపదేశమును అలంకరించుకొనవలెనని నూతన విశ్వాసులను వారు హెచ్చరించిరి. తీతు 2:6-10.

5. దేవుని బిడ్డలు తాము చేసిన క్రియలనుబట్టి, వారు జీవించిన జీవితమును బట్టి, క్రీస్తు న్యాయ పీఠము యెదుట తీర్పు నొందుదురు. మత్తయి 25:34-36, 2కొరింధి. 5:10. మత్తయి 12:36-37.

### 2. యోగ్యమైన నడత - దానికి ఆధారమైన ముఖ్య సూత్రములు

1. విశ్వాసులు అనుదినము దేవునినిబోలి నడుచుకొనవలెను. ఎఫెసీ 5:1. దేవుని చిత్త ప్రకారము జీవించడము వారి ప్రధాన లక్ష్యమై యుండవలెను. మత్తయి 7:21, 1 యోహాను 2:17, రోమా 12:2. వారి పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక వారును పరిశుద్ధులై యుండ వలెను. లేవీ. 19:2, 1 పేతురు 1:15-16. "తన రాజ్యమునకును మహిమకును మిమ్మును పిలుచుచున్న దేవునికి తగినట్టుగా మీరు నడుచుకొనవలె"నని వారు హెచ్చరింప బడుచున్నారు. 1 థెస్స 2:12.

2. యేసుక్రీస్తు ఈ లోకములో నరావతారుడుగా జీవించినప్పుడు తన తండ్రియైన దేవునికి అనుకూలమైన జీవితమును జీవించినాడు. ఇది మనకు ప్రత్యక్షపరిపూర్ణ నిదర్శనము. 1 పేతురు 2:21-22, యోహాను 13:15. మనము ఆయనయందు నిలిచినయుండిన యెడల, ఆయన ఏలాగు నడుచుకొనెనే మనము కూడా అలాగే నడుచుకొందుము. 1యోహాను 2:6. క్రీస్తు మనలను ప్రేమించి మనకొరకు తన్ను తాను అప్పగించుకొనెను గనుక మనముకూడ ప్రేమ గలిగి నడుచుకొనవలెను. ఎఫెస్సీ 45:2. "వారు యేసుతో కూడా ఉండిరి" అని అపోస్తులుల శత్రువులు గుర్తెరిగిరి. అపో 4:13.


3. క్రైస్తవుని సత్ప్రవర్తన విషయములో తొలి అపోస్తలులు మాదిరి చూపియున్నారు. దేవుని సంతోషపరచే, క్రీస్తును ఘనపరచే జీవితమునకు సంబంధించిన మూల సూత్రములను, పరిశుద్ధాత్ముని ప్రేరణద్వారా మనకు అనుగ్రహించియున్నారు. 1 థెస్స 4:1-2, 2 థెస్స 3:7, ఫిలిప్పీ 3:17, హెబ్రీ 13:7-8.

4. మన నడత ఎల్లప్పుడు దేవుని యెడలను, మనుష్యులందరి యెడలను మంచి మనస్సాక్షితో కూడినదై యుండవలెను. అపో 24:16, 2కొరింధి. 4:2, 1 తిమోతి 1:19, హెబ్రీ 13:18, యోబు 27:6.

### 3. యోగ్యమైన నడత - అనుదిన ఆచరణ

1. మనము దేవుని పిల్లలము, దేవుని ప్రేమించువారము, పరిశుద్ధుడైన దేవుని సేవించువారము గనుక మన అనుదిన నడవడి కూడ ఆయన యెదుట పరిశుద్ధమైనదై యుండవలెను. మన ప్రవర్తనకు మనము చేసే ప్రతి పనికి మధ్య పొందిక వుండవలెను. 1 పేతురు 1:14-17, కొలస్సీ 1:10, 1 థెస్స 2:12, ఆదికా. 17:1, ద్వితీ. 18:13.

(సశేషం)



బాల స్పందన

# తండ్రిని మార్చిన చిన్నారి ప్రార్థన

ఒక ఊర్లో కీర్తి అనే ఒక అమ్మాయి ఉండేది. ఆమె తన స్నేహితురాలి ద్వారా సండేస్కూలును గురించి విన్నది. ఓ రోజు తన స్నేహితురాలితో కలిసి సండేస్కూలుకు వెళ్ళింది. అక్కడ నేర్పించే పాటలు, కథలు, వాక్యాలు ఆమెనెంతో ఆకర్షించాయి. దాంతో ఆమె క్రమంగా సండేస్కూలుకు హాజరయ్యేది. ఆమె ఆసక్తిని గమనించిన సండేస్కూలు టీచర్ ఓ బైబిలును ఆమెకు బహుమతిగా ఇచ్చింది. అయితే ఆమె తండ్రికి యేసయ్యంటే, బైబిలంటే ఏ మాత్రం ఇష్టముండేది కాదు. కనుక ఆ బైబిలును జాగ్రత్తగా దాచి, ఆమె రహస్యంగా సండేస్కూలుకు వస్తూవుండేది. ఓ రోజు సండేస్కూలులో “యేసుక్రీస్తు నందు విశ్వాస ముంచుము అప్పుడు నీవును, నీ యింటి వారును రక్షణ పొందుదురు” అనే కంఠత వాక్యం చెప్పారు. ఆ వాక్యం ఆమె చదువుతూ వుండగా తన కుటుంబం కూడా రక్షింపబడితే ఎంత బాగుంటుందో అనుకుంది. అప్పటినుండి తన తండ్రి కూడా రక్షణను గూర్చిన సత్యాలను గ్రహించి యేసుప్రభువును తెలుసుకోవాలని ఆశతో ప్రతి దినం తన తండ్రి మార్పుకొరకు ప్రార్థిస్తూ వుండేది. ఆమె తనకివ్వబడిన బైబిలును తండ్రికి ఎలా చూపాలో తెలియక ఆలోచిస్తూ వుంది. ఆయనకు కోపం వస్తే ఆమెను సండేస్కూలుకు కూడా వెళ్ళనివ్వడేమో అని భయపడింది.

ఓ రోజు కీర్తి తన రూములో ప్రార్థన చేసుకుంటూ వుండగా బయటి నుండి వచ్చిన ఆమె తండ్రి ఆమె ఆ గది ప్రక్కగా వెళ్ళుచూ తన కుమార్తె ఏడుస్తూ ప్రార్థించటం విన్నాడు. తన కోసం తన చిన్న బిడ్డ ఇంత భారంగా



ప్రార్థించటం చూచిన ఆ తండ్రి హృదయము కరిగిపోయింది. కొంత సమయము తరువాత వారి కుటుంబ మంతా బోజనానికి కూర్చున్నారు. ఆహారము వడ్డిస్తుండగా అతడు “మన ఇంట్లో ఏదైనా బైబిలుందా?” అని అడిగాడు. “లేవండీ, మన ఇంట్లో ఎందుకు వుంటాయి” అని జవాబిచ్చింది కీర్తి అమ్మ. అయితే మరి ఇంకేదైనా మంచి పుస్తకము వుందా? అని అడిగాడు. ఇంతలో కీర్తి దేవుడు తన ప్రార్థనకు జవాబిస్తున్నాడని అర్థమైంది. లేచి తన తండ్రి చేయి పట్టుకొని గది లోనికి తీసికొని వెళ్ళి “నాన్నా, మీరు నా మీద కోపగించుకోరు కదా! నాతో రండి నేను మీకొకటి చూపిస్తాను” అంటూ ఆమె తనకు బహూకరించబడిన బైబిలును తండ్రికి చూపి బైబిలు చదివి యేసయ్యను నమ్ముకుంటే యేసయ్య దీవిస్తాడు” అని చెప్పింది. అయితే నాకు చదివి వినిపించమని తండ్రి కోరాడు.

అప్పుడామె తన తండ్రికి బైబిలులోని కొన్నివాక్యాలు చదివి వినిపించింది. ‘ప్రయాస పడి భారము మోసుకొనుచున్న సమస్తమైన వారలారా నాయెద్దకు రండి నేను మీకు విశ్రాంతిని కలుగజేతును’. ‘నీతిమంతులగుటకే దేవుడు మనలను పిలుస్తున్నాడు’ ‘తన్ను ఎందరంగీకరించారో వారికందరికి అనగా తన నామమందు విశ్వాసముంచిన వారికి దేవుని పిల్లలగుటకు ఆయన వారికి అధికారము అనుగ్రహించాడు’. వెంటనే అతడు తన కుమార్తెను ఎత్తుకొని ముద్దాడి, “ఈ జ్ఞానమంతా నీకెక్కడ నుండి వచ్చింది తల్లీ” అని అడిగాడు. అప్పుడు తను ఎలాగు సండేస్కూలుకు వెళ్ళిందో, అక్కడ చెప్పే బైబిలు పాఠములు ఏ విధముగా ప్రభావం చూపాయో చెప్పింది. ఆమె తన తండ్రి రక్షణ కొరకు ఎలా భారం కలిగి ప్రార్థించిందో కూడా వరుసగా చెప్పింది. ఆ సాయంకాలం అతడు తన కుమార్తెతో కలిసి చర్చికి వెళ్ళాడు. దైవసేవకుడు దేవుని వాక్యాన్ని బోధించాడు. “హృదయశుద్ధి గలవారు ధన్యులు వారు దేవుని చూస్తారు” అనే వాక్యం అతన్ని ఆలోచింప చేసింది. నా హృదయం శుద్ధిగా లేదు కనుక నేను దేవున్ని చూడలేను, పరలోకం చేరలేను, నరకమే నా గమ్యం అనే ఆలోచన అతన్ని పశ్చాత్తాపపడే విధంగా చేసాయి. వెంటనే యేసయ్య దగ్గర తన పాపాలను ఒప్పుకొని మారుమనస్సు పొందాడు. అప్పటినుండి క్రమంగా ఆ కుటుంబమంతా మందిరానికి హాజరైయ్యే వారు. కీర్తివాళ్ళ అమ్మ, అన్నయ్య అందరూ ఒకరి తర్వాత ఒకరు కుటుంబ మంతా మారి, బాప్తిస్మము తీసుకున్నారు. బహిరంగ సాక్ష్యం ఇచ్చాడు. వారి మారిన జీవిత పరిస్థితిని చూచిన ఆ చుట్టు ప్రక్కల వాళ్ళంతా దేవుడు వీరిని ఆశీర్వదించారని చెప్పుకునేవారు.

పిల్లలూ! చూశారా కీర్తి ప్రార్థన తన కుటుంబాన్ని మార్చటమే కాక ఆ కుటుంబంతా ఆశీర్వదించబడటానికి కారణమైంది. మరి మీరు కూడా మందిరానికి వెళ్ళని మీ ఇంట్లో వాళ్ళకోసం ప్రార్థిస్తున్నారా? లేకపోతే ఈ రోజు ప్రార్థించండి. యేసయ్య మీ ప్రార్థన తప్పక వింటాడు. మీ కుటుంబాన్ని మార్చి మీ కుటుంబాన్ని ఆశీర్వదిస్తాడు. మిమ్మును దీవించును గాక!

# మెళకువగా వుందాం



రెవ. జి. ఇ. పి. శాస్త్రి

**క్రీస్తునందు దేవుని పరిశుద్ధ ప్రజలారా! ప్రభువైన యేసుక్రీస్తు నామమున మీకు శుభములు కలుగును గాక.** మత్తయి సువార్త 24వ అధ్యాయం మొదటి పదమూడు వచనాల్లో ప్రభువైన యేసుక్రీస్తు తానే “పరలోకరాజ్యము, తమ దివిటీలు పట్టుకొని పెండ్లికుమారుని ఎదుర్కొనుటకు బయలు దేరిన పదిమంది కన్యకలను పోలియున్నదని” ఉపమానం ద్వారా తెలియజేశాడు.

మత్తయి సువార్త 24,25 అధ్యాయాల్లో మెలకువగా ఉండటానికి ఇది నాల్గవ ఉపమానం.

ప్రభువు తన దూతలతో రెండవరాకడలో శ్రమలకాలం సంపూర్ణమైన తర్వాత జరుగబోయే మెస్సియా రాజ్య స్థాపనను గూర్చిన భావం ఇందులో ఇమిడి ఉంది. (జెక 14 వ అధ్యాయం, 2 తిమోతి 4:1; యోహాను 18:37, ప్రకటన 20:6)

పెళ్ళికుమారుని ఎదుర్కొనుటకు కాలినడక ప్రయాణం. సహజంగా యూదుల వివాహం రాత్రి చంద్రోదయం తర్వాత మొదలౌతుంది. వధువు ఇంటివారు ఆ ప్రశస్తవరుడు బయల్దేరి వస్తుంటే అతని స్నేహితులు గొప్ప శబ్దంతో పెండ్లికుమారుడు వస్తున్నాడని, అతన్ని ఎదుర్కోటానికి రండంటూ ఆహ్వానం పలుకు తుంటారు. ఆ ప్రకటన విన్న ఇంటివారు ఎవరో ఒకర్ని బాధ్యతగా పెండ్లికుమారునికి ఆహ్వానం పలకటానికి బయల్దేరి వెళ్ళాలి. ఈ రీతిగా జరిగే ఉత్సవంలో పాల్గొనే వాళ్ళంతా రాత్రి చీకటి పడింతర్వాత ఎవరికి వారు స్వంతగా దివిటీలు పట్టుకొని నడవాలి. దివిటీలు లేకుండ ఎవరూ ఈ వేడుకలో పాల్గొనే అవకాశం లేదు.

పెండ్లికుమారుని ఎదుర్కొనుటకు బయల్దేరిన పదిమంది కన్యకల్ని అనూహ్యమైన ఆలస్యం నిద్రలోముంచింది. ఇంతలో ఆయన వస్తున్నాడని విని, బుద్ధిగల వారు సిద్ధపడ్డారు. అదనంగా నూనె దగ్గరుంచుకొని ఆయన్నెదు ర్కొన్నారు. కాని బుద్ధిలేని కన్యకలు తమ దివిటీలు వెలగకపోవడం గమనించి, నూనె బదులు దొరకకపోయేసరికి, కొనుక్కొనే ప్రయత్నంలో బయటికి వెళ్ళారు. ఈ లోగా పెండ్లికుమారుడు రానే వచ్చాడు. పెండ్లి వారంతా లోపలికి ప్రవేశించారు. బుద్ధిలేని కన్యకలు ప్రవేశం కోల్పోయారు. ఎవరో ఎరుగని వారి జాబితాలో చేరారు. ఈ ఒక్క రోజు వివాహ వేడుక మాత్రమే గాకుండా, వారం రోజులుగా జరిగే ఆనందహేళికి వారు దూరమయ్యారు.

పెండ్లికుమారుని ప్రవేశానంతరం గడియ పెట్టడంలో ఇంటివారు, అతిధులు కాని వారిని ప్రవేశించకుండా ఆపగలుగుతారు. అతిధుల వస్తువులు దొంగల పాలుకాకుండ చూచు కుంటారు. పెండ్లి కుమార్తెను దౌర్జన్యంగా





ఎవరైనా అపహరించుకుని పోయే ప్రమాదాన్ని నివారించుకుంటారు.

యూదులు ప్రభువుని నిరాకరించినందువల్ల అన్యులమైన (మన) ప్రవేశము సంపూర్ణమగు వరకు ఇశ్రాయేలుకు కఠిన మనసు కొంత మట్టుకు కలిగిందని రోమా 11:25లో చెప్ప బడింది.

సర్వమానవాళికొరకైన పారమార్థిక విషయానికొస్తే వ్యక్తి జీవితంలో సంతరించు కోవల్సిన నైపుణ్యాలు ఎప్పటికప్పుడే సంతరించు కోవాలి తప్ప ఆఖరి నిమిషం వరకు సోమరిగా కూర్చోకూడదు. జీవితంలో ఆలస్యమైన కొద్దీ నిరాశ ఎదురౌతుంది.

మేరీ ఆఫ్ ఆరంజ్ అనే ఆమెను వాళ్ళ పాస్టరు రక్షణను గూర్చి ఆమెతో ప్రస్తావించాలని ఆమె అవసాన కాలంలో ప్రయత్నించినప్పుడు ఆమె సమాధానం “ఈ విషయంలో ఇప్పటి దాకా నేను కాలయాపన చేయలేదు. రక్షణ విషయంలో నేనొక అడుగు ముందే ఉన్నాను.”


నూనె బదులు ఇవ్వటానికి కుదరదని చెప్పిన బుద్ధిగల కన్యకలు పసివారు కాదు, ఇతరులకు సహాయం చేయనివారు కూడా కాదు. ఇతరుల ఆధ్యాత్మిక సిరిసంపదల మీద మనం ఆధారపడి బ్రతకలేం. సౌశీల్యాన్ని మనం సంతరించు కోవాలి. అదేమన వస్త్రధారణయై యుండాలి. గినీవర్ రాణి పాపం వల్ల వచ్చే భయంకర జీతాన్ని ఎంతో ఆలస్యంగా తెలుసుకున్న ఉదంతంతో టెన్నిసన్ అనే కవి ఇలా రాశాడు.

1. ఆలస్యమైంది – ఆలస్యమైంది – చాలా
ఆలస్యమైంది – ఇది చిమ్మచీకటి చలి రాత్రి.
ఆలస్యమైంది – ఆలస్యమైంది – చాలా –
ఆలస్యమైంది –మనకిప్పుడైనా ప్రవేశముంది
కాని చాలా ఆలస్యమైంది – మరెంతో
ఆలస్యమైంది ఇప్పుడిక ప్రవేశించలేవు నీవు
2. దివిటీలాంటిది మనకంటూ ఏది లేదు –
దాన్ని గూర్చే మనచింతంతా ఈవిషయం
తెలిసే మనల్ని తిరస్కరించాడు
పెండ్లి కుమారుడుఎంతో ఆలస్యమైంది –
మరెంతో ఆలస్యమైంది – ఇప్పుడిక
ప్రవేశించలేవు నీవు.
3. మనకు వెలుగే లేదు – చాలా
ఆలస్యమైంది. – ఒకటే చిమ్మచీకటి
చలిరాత్రి చూద్దాం ఆ వెలుగున్ – లోపలికి
ప్రవేశిద్దాం మనం
ఎంతో ఆలస్యమైంది – మరెంతో
ఆలస్యమైంది – ఇప్పుడిక ప్రవేశించలేవు
4. మనం వినలేదా? పెండ్లికుమారుడు ఎంతో
రమ్యమైనవాడని!
ఆలస్యమైందేదో ఆలస్యమైంది – పదండి
ఇప్పుడు లోపలికి ప్రవేశిద్దాం
ఆయన పాదాలు ముద్దాడుదాం
కావలివాడు
కుదరదు – కుదరదు – ఎంతో
ఆలస్యమైంది – ఇప్పుడిక ప్రవేశించలేవు

అని చెప్పకముందే ప్రవేశిద్దాం.

ప్రభువునందు ప్రియులారా! లూకా 12:35–38 లో ప్రభువు ‘మీ నడుములు కట్టుకొనుడి. మీ దీపములు వెలుగు చుండ నీయుడని’ చెప్పినమాటలు మరోసారి గుర్తు చేసుకుందాం. లోకంలో జరుగుతున్న సంఘటనలన్నీ ఆయన రెండవ రాకడను స్పష్టం చేస్తున్నాయ్. అయితే ఆ గడియ మనకెవ్వరికి తెలియదు. అందుకే మెలకువగా ఉందాం.

‘ప్రభువైన యేసూ రమ్ము’ అని ఆయన్ను ఆహ్వానిద్దాం. ‘ఇదిగో నేను త్వరగా వచ్చు చున్నాను ప్రతివానికిచ్చుటకు నేను సిద్ధపరచిన జీవము నాయెద్ద నున్నదని’ ప్రభువు చెబు తున్నాడు. దేవుని ఆశీర్వాదాల పరంపర మన వశం కావాలని ప్రార్థిద్దాము. ఆమెన్.




ఎఫెసి 4:32 "నేను నిన్ను క్షమించ గలనుగానీ నీవు చేసిన అపకారాన్ని మర్చిపోలేను" ఇదే చాలా మంది చేస్తున్నపని. క్షమ అనేది వ్రాసిన నిబంధనను రెండుగా చింపి వేయడం. అది పూర్తిగ కనబడకుండా కాల్చి వేయడం.

## నిజమైన క్షమాపణ :

ఒక వ్యక్తి తన ఆఫీసు పని పూర్తయిన వెంటనే యిల్లు చేరకుండా చాలాసమయం క్లబ్బులో తప్పత్రాగి, స్నేహితుల సహాయంతో యిల్లు చేరతాడు. అది వారి పెండ్లిరోజు భార్య గొడవ చేయక, ఆప్యాయంగా భర్తను ఆదరించి పరిచర్య చేసింది. స్నేహితులున్నారని మాత్రమే కాస్తంత మర్యాద పాటించింది. తెల్లవారిన తర్వాత భర్త గతంలో తన ప్రవర్తనకై సిగ్గుపడి, భార్యను క్షమాపణ కోరాడు. "ఇక ఎన్నడూ నిన్ను బాధపెట్టను." అని ప్రమాణం చేసాడు.

ఒక నెల గడిచింది. భార్య ప్రతి సందర్భంలో మన పెండ్లి వార్షికోత్సవం నాడు ఆనందంగా గడపనీయక త్రాగి నిరాశ పెట్టావు. నేను కాబట్టి నిన్ను క్షమించి ఊరుకున్నాను." ఇలా కించపరుస్తూ ఉండేది. ఎన్నోసార్లు యిదే పద్దతిలో విసిగిస్తుంటే, భర్త విసికిపోయి అడిగాడు. "నీవు నన్ను క్షమించావు, మర్చిపోయావని తలంచాను. కానీ యిలా హింసిస్తున్నా వెందుకు?" అన్నాడు.

నేను క్షమించి మర్చిపోయానని నీవు మాత్రం మర్చిపోకూడదు సుమా" అందుకే గుర్తు చేస్తున్నాను" అందట.

క్షమించడమంటే అదికాదు. మానసిక గాయం పూర్తిగా మాని పోవాలి. ఆ బాధకరమైన భావాల ఛాయలు ఉండరాదు. గాయాలు స్వస్థపడాలి. పడమటికి తూర్పెంత దూరమో పాపములకు మనకు అంత ఎడము కలుగజేసిన దేవుడు మనకు క్షమాగుణాన్ని దయచేస్తాడు. "వీరేమి చేస్తున్నారో వీరికి తెలియదు క్షమించ" మన్న ప్రథమ హతసాక్షి స్తెఫను వాక్కులు ధ్యానం చేయాలి.

## అనుకరణ :

క్రీస్తు మాటలు అనుసరించిన స్తెఫనును అనుకరించడం నేర్చు కోవాలి. బాధింపబడినప్పుడు కూడా పరుషవాక్కులు నోటికి రాకుండా



జాగ్రత్తపడాలి. ఆశాభావంతో మంచిగా మాట్లాడేవారికి శరీరములో నరాలు సడలి రక్తప్రవాహం సాఫీగా మెదడుకు ప్రవహించి ఉత్సాహ వంతులుగా ఉంటారట. మెదడు సవ్యంగా పనిచేయడంవల్ల మంచి నిర్ణయాలు తీసికోగల్గుతారు. మంచి జవాబు నివ్వగలరు.

ఆరోగ్యకరమైన భావాలతో విశ్రాంతిగా వున్నవారు మంచినిద్ర కలిగి సుఖజీవనం సాగిస్తారు. క్షమించక కక్ష, పగ మనస్సులో ఉంచుకుంటే చిరాకు పెంచుకొంటే, అసందర్భ ప్రేలాపనలు నోటికి వస్తాయి. వదరు బోతుల్లా హానికరమైన మాటలతో యితరుల హృదయాలను గాయపరుస్తూ, స్నేహితులను సుళువుగా కోల్పోతారు. అనారోగ్య సూచనగా తలనొప్పి, కళ్ళు తిరగడం, రక్త పోటు అధికం కావడం, చివరికి పక్షవాత లక్షణాలు సమీపిస్తాయి. సాధ్యమైనంత వరకు క్షమాగుణాన్ని పెంచుకోవడానికి ప్రయత్నించాలి.

## మాటలు:

సామెతలు 16:24. ఇంపైనమాట తేనె పట్టు వంటిది. మధురమైనది, ఎముకలకు ఆరోగ్యము. సామెతలు 6:2 నీ నోటి మాట వలన నీవు చిక్కుబడి యున్నావు. జాగ్రత్తగా ఉండాలి. ప్రతి వ్యక్తికి ప్రత్యేకమైన సమాధి తోట ఉండాలి. అందులో ప్రేమించేవారు, స్నేహితులు చేసే తప్పిదాల్ని, బాధించే మాటల్ని పాతిపెట్టేసెయ్యాలి.

ఆ క్రీస్తు, ప్రార్థనతోనే ఆరంభించిన ఏడు మాటలు ప్రార్థనతో ముగించాడు. సిలువలో సూచక క్రియలు చేయలేక పోవచ్చు. క్షమించమని ప్రార్థన చేసి. మనలను ప్రార్థించమని నేర్పుతున్నారు.

సంసోను ఆఖరిఘడియలలో శక్తికూడగట్టుకొని తన శత్రువులను ఎక్కువ మందిని చంపేసాడు. మన ప్రభువైన క్రీస్తు శత్రువులను క్షమించారు. ఆయన్ను పట్టుకోడానికి సైనికులు వచ్చినపుడు పేతురు కత్తిదూసి ప్రధాన యాజకుని చెవి తెగ నరికాడు. అప్పుడు ప్రభువు నీ కత్తి ఒరలో పెట్టుమని చెప్పి ఆ దాసుని చెవిని తిరిగిఅతికించాడు.

క్రీస్తు కరుణలోతుల్ని ఎవరు కొలువ గలరు? యేసు బోధించిందే చేసి చూపించాడు. మత్తయి 5:44 శత్రువులను ప్రేమించండి. హింసించువారికొరకు ప్రార్థించండి.

క్రీస్తు అనుచరుడైన పౌలుకూడా చేసింది అదే. 1కొరింధి 4:12నిందింపబడియు దీవించు చున్నాము. హింసింపబడియు ఓర్చుకొను చున్నాము. అనుదిన జీవితంలో ఉపయోగకర మైన సూక్ష్మరహస్యం ఈ మాటలో దాగిఉంది.

క్షమించడం ఎలా? మనపట్ల ద్రోహం చేసినవారు తమ తప్పిదాలను తెలిసికోలేక పోతే వాళ్ళ కోసం ప్రార్థించాలి.

1యోహాను 1:9 మన పాపములను ఒప్పుకొనిన యెడల క్షమిస్తారు.

లూకా 7:48 పాపాత్మురాలు అత్తరు పూసినప్పుడు పాపాలు క్షమిస్తానన్నారు క్రీస్తు.

మార్కు 2:5 పాపంగాచేయబడిన క్రీస్తు సిలువలో ప్రార్థించాడు.

మత్తయి 9:6 భూమిమీద క్షమించే అధికారమున్న క్రీస్తు ప్రార్థించిన రీతిగా మన జీవితాల్లో ప్రతి అనుభవానికి ప్రార్థనయే జవాబు. ప్రార్థనలోనే క్షమ ఉంది. నెమ్మది ఉంది.

ఎంతపాపినైనను యేసు చేర్చుకొనును అంటూ క్షమావార్తను క్రీస్తుసువార్తను అంతటా చాటించండి ! హల్లెలూయా, హల్లెలూయా.

యెడతెగక ప్రార్థన చేయుడి. 1 థెస్స 5:16

# ప్రార్థన వేదిక



1.బి. శారా ఎర్నిస్టిన్- రామచంద్రపురం
కుటుంబ సమస్యల పరిష్కారం కోసం

2.టి. పుష్పలత - మైదుకూర్
కుటుంబ అవసరతల కోసం

3. రాచర్ల లలిత - నెల్లిమర్ల
సురేష్ ఆరోగ్యం కొరకు

4.పి. మమత వెంకటేష్- హైదారాబాద్
పిల్లల చదువులు, నా ఆరోగ్యం కోసం,

5.యం. సాంబశివరావు- విశాఖపట్నం
కుమారుల ఉద్యోగముల కొరకు

6.డి. విజయకుమారి- వినుకొండ
చిన్నకుమారుని మారుమనస్సు కోసం

7.బి. ప్రేమలీల - బాపట్ల
కుటుంబ సమస్యల కోసం

8.వై. జార్జి బెన్ని- హిందూపూర్
నా ఆరోగ్యం,కుమార్తె ఆరోగ్యంల కోసం

9.ఎ. సరోజనమ్మ- నెల్లూరు
చిన్నకుమార్తె వివాహం కోసం

10. పి. పోలమ్మ - అనంతపూర్
నా ఆరోగ్యం కోసం

11.ప్రసూన - నెల్లూరు
నా వివాహం కోసం

12. మేరి పుష్పం -విశాఖపట్నం
ఆయాసం నుండి స్వస్థత కోసం

13.కె. రూతుసుభాషిణి- హైదారాబాద్
మా కుటుంబ సభ్యులందరి కోసం

14.కె. జోసఫ్ - ఖమ్మం
నా ఆరోగ్యం కోసం

15.డి.కె. జైన్ సుధేవి- కడప
నడుము నొప్పి స్వస్థత కోసం

16.పాస్టర్. తెన్నెల ఎలీషా పాల్,
దోసపాడు మందిర నిర్మాణం కోసం

17.కె. ఫణిరాజు- రాజమండ్రి
తమ్ముని భార్య ఆరోగ్యం కోసం

18.ఎస్. ప్రసూనాంబ- సికింద్రాబాద్
నా కాలి ఎముక అతుకుట కొరకు

19.బి. వేళాంగిణి - రాచర్ల మం॥
ఋణ బాధలు తీరుట కోసం

20.ఆర్. సుధాకర్ - సికింద్రాబాద్
తండ్రి ఆరోగ్యం కోసం

21. కె.యస్. జాషువా - బ్రిజ్‌రాజ్‌నగర్
మా భార్యభర్తల ఆరోగ్యాల కోసం

22.కె. వంశీకుమార్ - పామర్రు
భార్య, తల్లి ఆరోగ్యంల కొరకు

23.ఎస్. పుష్పరాగం - విశాఖపట్నం
నా కుమారుని వివాహం కోసం

24. వి. ఉజ్జల - కడప
వివాహం కోసం

25.యం. అన్నమ్మ- శ్రీకాళహస్తి
కుమార్తె మారుమనస్సు కోసం

26.పి. రాజారావు - తాడేపల్లిగూడెం
ఉద్యోగములో ప్రమోషన్ కొరకు

27.జి. ప్రమీల -హైదారాబాద్
కుమారుని ఉద్యోగం కోసం

28 కె.యల్.త్యాగరాజు- విశాఖ
అల్లుని ట్రాన్స్‌ఫర్ కోసం

29.దానియేలు - విజయవాడ
లెక్కల సబ్జెక్టునందు ఉత్తీర్ణత కొరకు

30. సిహెచ్. విజయకుమారి- రాజమండ్రి
కుమారుని ఇంజనీరింగ్ సీటు కోసం



# జూలై నెల గళ్ళ నుడికట్టు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | ★ | 3 | | 4 | ★ | 5 | |
| | ★ | | ★ | | ★ | | ★ | | ★ |
| | ★ | 6 | | 7 | | 8 | 9 | | 10 |
| ★ | ★ | 11 | | ★ | 12 | ★ | | ★ | |
| 13 | | | ★ | 14 | | | | ★ | |
| | ★ | ★ | 15 | | | ★ | ★ | 16 | |
| 17 | | | | | ★ | 18 | | | ★ |
| | ★ | ★ | | | ★ | | ★ | | 19 |
| 20 | | | ★ | | 21 | | ★ | ★ | |
| | ★ | ★ | ★ | ★ | | ★ | 22 | | |

**సూచనలు:**

1. స్పందనలో ప్రింట్ చేసిన గ.ను.క. లోనే పంపాలి. వేరుగా పంపినవి స్వీకరింపబడవు.
2. పూర్తిచేసిన గ.ను.క జూలై 20 లోపు మాకందేటట్లు పంపాలి. **ఇతర రాష్ట్రాలనుండి పంపేవారు స్పందన మీకు అందిన వెంటనే గనుక పూర్తిచేసి పంపండి. ఆ తరువాతి నెలలోనయినా అన్నీ కరెక్టు రాసినవారి పేర్లు ప్రకటిస్తాము.**

పూర్తి చేసి పంపిన వారి పేరు:.................................కోడ్ నెం:.........

**అడ్డం :**

1. విశ్వాసఘాతకులు తమ - - - వలననే పట్టబడుదురు. (సామెతలు)
3. నీ - - - ను బట్టి మా పాపములను పరిహరించి మమ్మును రక్షింపుము.
5. - - నుండి మానవ వంశములను పిలిచిన వాడనైన యెహోవానగు నేనే (యెషయా)
6. ఆయన ఆకార - - మనుష్యుడుగా కనబడి, మరణముపొందునంతగా... తన్ను తాను తగ్గించు కొనెను.
7. జ్ఞానము లేనివాడు ప్రతిమాట నమ్మును వివేకియైనవాడు తన - - -లను బాగుగా కనిపెట్టును. (సామెతలు)
8. ఆయనను పట్టుకొన - - - - గాని యెవడును ఆయనను పట్టుకొనలేదు.
11. వాటి - - మీ మీద సాక్ష్యముగా ఉండి అగ్నివలె మీ శరీరములను తినివేయును.
13. - - - తన వాంతిలో తూలిపడునట్లు ఐగుప్తును తన పని అంతటి విషయమై వారు తూలచేసియున్నారు. (యెషయా)

14. ఇశ్రాయేలీయుల – – – – లతట్టు చూచి వాటివిషయమై ఈమాటలు ప్రకటించుము. (యెహెజ్కేలు)
15. ఇతడు అమ్మినాదాబు తండ్రి – – –
17. – – – – భయపడకుడి. మీకు రాజ్యము అనుగ్రహించుట మీ తండ్రికి ఇష్టమైనది.
18. ఉల్లాసముతో మీ హృదయములను నింపుచు, మేలుచేయుట చేత తన్ను గూర్చి – – –లేకుండా చేయలేదని..చెప్పిరి.
20. మీ ఆత్మయు, జీవమును శరీరమును మన ప్రభువైన యేసు క్రీస్తు – – – యందు నిందారహితముగా..కాపాడబడును గాక!
22. బైబిల్లో మొట్టమొదటి బలిపీఠముకట్టి దహనబలి అర్పించిన వ్యక్తి – – –

**నిలువు:**

1. నీవు లేచి నీనెవె మహాపట్టణమునకు పోయి దానికి – – – కలుగునని ప్రకటింపుము.
2. జ్ఞానముగలవాడు బలవంతుడుగా నుండును తెలివిగలవాడు – – – – – గా నుండును.
3. దేశములోయుద్ధధ్వని వినబడుచున్నది అధిక – – – ధ్వని వినబడుచున్నది
4 అటువలె క్రీస్తుకూడ సంఘమును ప్రేమించి, అది కళంకమైనను, – – – యైనను అట్టిది మరి ఏదైనను లేక...
5 పౌలువలన తనకు ద్రవ్యము దొరుకునని – – – మాటిమాటికి అతనిని పిలిపించి అతనితో సంభాషణ చేస్తుండెను.
9 – – – కాక నా సన్నిధిని నిలుచునట్లు నీ సంతతియు నీ నామమును నిలిచి యుండును (యెషయా)
10. మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే – – – – చేసికొనెను.
12. ఎవని – – – వానిని తగ్గించును.
13. నీవు నాకు రాళ్లతో బలిపీఠమును చేయునప్పుడు – – – – రాళ్లతో దాని కట్టకూడదు; (నిర్గమ)
14. ఎల్లమృగములలో – – – – –గలదై ఎవనికైనను భయపడి వెనుకకు తిరుగని సింహము.(సామెతలు)
15. – – –రాబోవు వానికి గురుతై యుండెను.
16. నీవు లేచి రేయి మొదటి – – – మొఱ్ఱపెట్టుము.
18. నీ కుడిచేయి – – – కార్యములను చేయును.
19. – – – ఇతడు తిరుగుబాటు చేసి నశించాడు గాని ఇతని కుమారులు గొప్ప భక్తులయ్యారు.
20.– – వేళ అమె దీపము ఆరిపోదు.
21.– –తో చుట్టి మోసుకొనిపోయి పాతిపెట్టిరి

## జూన్ నెల గనుక జవాబులు

**అడ్డం :** 1.మేలుతో 3.ప్రకటించుటకు 7.మేలుచేయు 8. చుక్కాని 9. పాకు 10. గుండె 12. కాని 14. జలము 15. గురుగులు 16. మతములో 18. క్వర్తు 19. పనిచేయ 20. విశ్వాసము

**నిలువు :** 1.మేపు 2. తోడుకొని 3. ప్రసిద్ధి 4. చుక్కలు 5.కురియును 6. బుక్కావాని 7. మేకుల 10.గుంటలలో 11. సాగరు 13. మేలుచేయుచు. 15.గుర్తుపట్టి 16. మనవి 17. లోపము